"ఎల్విన్స్" రిఫ్రిజిరేటర్లు ఇప్పుడు అందుబాటులో వున్నవి
, ఫ్రెస్టిజ్ కోల్డ్ 6.2 cft ధర రూ. 1500
,, రిఫ్రిజిరేటర్లు 4.4 cft ధర రూ. 1090 (పన్నులు అదనం)
,, ,, 9 cft ధర రూ. 1850
"యకేర్" ఏయిర్ కండిషనర్లు 1 & 1½ టన్ను కెపాసిటీలో
"యకూలర్" వాటర్ కూలర్లు, అందుబాటులోనుండి దొరుకును.
స్పేరుపార్టులు మావద్ద దొరుకును, సర్వీసు మా ప్రత్యేకత.
డిస్ట్రిబ్యూటర్లు:— పోస్ట్ బాక్స్ నం. 498
పద్మజా కమ్యూనియల్ కార్పొరేషన్,
(H O) రాజగోపాలచారి వీధి, విజయవాడ-2.
బ్రాంచీలు: - గుంటూరు, నెల్లూరు మరియు కాకినాడ.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 302

కువదేయిన్ యస్ సేల్స్ కార్పొరేషన్
కలకత్తా వారి దేశీ ఎయిర్ కండిషనర్ ప్రత్యేకత
దంతధావనమంజన్
* సమస్త దంతవ్యాధులయందు అమోఘముగా పనిచేయును
కువదేయిన్ యస్. సేల్స్ కంపెనీ కలకత్తా-1
ఆంధ్ర మైనాలు, జెస్సమూలు మరియు పంపిణీదారులు
ఉక్కిబ్రెడ్ ఏజన్సీస్ పి. బి. నెం. 16 - విజయవాడ-1

విజయవాడ, సోమవారం 7-2-1966 THE ANDHRA PATRIKA MORNING 6 పైసలు : 10 పైసలు

ఆహార విధానానికి రాష్ట్రాల సహకారం, సమన్వయం అవసరం

అందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నట్టు మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం స్పష్టీకరణ

స్వేచ్ఛా వ్యాపారానికి, కంట్రోలు పద్ధతికి మధ్యేమార్గాన్ని అనుసరిస్తున్నట్టు వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 6 :

కేంద్ర ప్రభుత్వానికి జాతీయ ఆహార విధానం లేదని చెప్పడం సరికాదనీ కేంద్ర విధానాన్ని "పూర్తి స్వేచ్ఛా వ్యాపారానికి, పూర్తి సేకరణకు" మధ్యే మార్గంగా పేర్కొనడం సమంజసమనీ కేంద్ర ఆహార శాఖామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌తోను, ఆయన సహచరులతోను సంప్రదింపులు జరిపిన అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యం పత్రికా ప్రతినిధులతో మాట్లాడారు.

ప్రస్తుత రాజకీయ, రాజ్యాంగ వ్యవస్థలో కేంద్రం మొండిగా వ్యవహరించలేదనీ రాష్ట్రాల అంగీకారం లేకుండా పైనుంచి ఒక విధానాన్ని బలవంతంగా అమలు చేయలేదనీ శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ వ్యవస్థ దృష్ట్యా ప్రభుత్వ ఆహార విధానంలో కొన్ని ఆపశతవకలు ఉన్నట్లు కొన్ని సందర్భాలలో కనిపిస్తుందనీ, కాని అవి వాస్తవమైనవి కావనీ ఆయన చెప్పారు. పరిస్థితులనుబట్టి యిని అప్పుడప్పుడు కలిగినే కాని బుద్ధి పూర్వకంగా కల్పించుకొన్నవి కావన్నారు.

అన్ని విషయాలలోను రాష్ట్రాలను కూడగట్టుకొనేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నదనీ, పరిస్థితి కొంతవరకు మెరుగైనదనీ, అనుభవం గడించిన కొద్దీ యీ అభివృద్ధి నింకడగా సాగుతున్నదనీ శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

ఆహార సమస్యకు సంబంధించి అడిగిన వివిధ ప్రశ్నలకు శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ యిలా అన్నారు :

"రాష్ట్రానికీ, రాష్ట్రానికీ పరస్పరం ఎలాంటి తేడా ఉన్నందున దేశానికంతకూ ఏకబంధించి ఒకే విధానాన్ని అవలంబించడంలో అనేక చిక్కులున్నాయి. ఉదాహరణకు చెప్పాలంటే మహారాష్ట్రలో సమృద్ధమైన, సమర్థవంతమైన పరిపాలనా వ్యవస్థ ఉంది. అందువల్ల ఆ రాష్ట్రం గుత్త సేకరణను, కొనుగోలు విధానాలను అమలు చేయగలదు. పరిపాలనా సౌలభ్యాల దృష్ట్యా వీటికి అనేక యితర రాష్ట్రాలలో అమలు చేయడం సాధ్యం కాదు.

"మండలాలకు సంబంధించి కూడా యిదే విధమైన చిక్కును ఎదుర్కోవలసి ఉంది. మండలాల ఏర్పాటు మంచిదే కాదన్న సూత్రాన్ని కేంద్రం ఆమోదించినప్పటికీ, వాటిని వెంటనే రద్దు చేయడం సాధ్యం కాకుండా ఉంది.

"ఆహార సమస్యకు సంబంధించిన చిక్కులన్నీ దేశం మొత్తం మీద ఆహారోత్పత్తి తక్కువగా ఉండడంతో వచ్చాయి. అందువల్ల మిగులు ప్రాంతాలపై భారం అధికం అవుతోంది. దీనికి తోడు ఇతర విధాల చిక్కులు కూడా ఉన్నాయి. అయితే ఒక విషయంపై మాత్రం నిర్ణయం జరిగింది. ఇంత వరకు పొందిన అనుభవం దృష్ట్యా చూస్తే, స్వేచ్ఛా వ్యాపారం సాధ్యం కాదు. అయితే పూర్తి సేకరణ విధానం ఒకటే దీనికి ప్రత్యామ్నాయ మార్గం కాదని కూడా స్పష్టమైంది.

"పూర్తి స్వేచ్ఛా వ్యాపారానికీ, పూర్తి సేకరణకు మధ్యే మార్గాన్ని అవలంబించడమే ఉత్తమం. అందువల్ల ఒక విధమైన కేంద్ర నిధి ఏర్పాటు చేసి, తరుగు రాష్ట్రాలకు సహాయం చేయాలనీ, మిగులు రాష్ట్రాలను అనవసరంగా యిబ్బంది పెట్టరాదనీ యిప్పుడు నిర్ణయించుకోవడం జరిగింది."

చక్కెరపై కంట్రోలు తొలగదు

బొంబాయి ఫిబ్రవరి 6: దేశంలో చక్కెర పరిస్థితి సంతృప్తికరంగా వే ఉన్నప్పటికీ దానిపై కంట్రోలు ఎత్తివేసేది లేదని కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు స్పష్టం చేశారు.

ఈ సంవత్సరం విపరీతమైన అనావృష్టికి గురి అయినందువల్ల ఈ దశలో చక్కెరపై కంట్రోలు ఎత్తివేయటం ప్రమాదకరమని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

క్యూబాలో చక్కెర ఉత్పత్తి తగ్గినందువల్ల ప్రపంచ మార్కెట్ కనీసం కొంతభాగాన్ని ఆకట్టుకునేందుకు ప్రభుత్వం ఎందుకు ప్రయత్నించకూడదు? అని ప్రశ్నించగా, ధరలు అనుకూలంగా ఉండటంవల్ల అది సాధ్యం కాదే, అయినప్పటికీ ఎగుమతులు అభివృద్ధి పరచేందుకు ప్రభుత్వం ప్రయత్నించగలదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

పంథుంవారు పౌరసన్మానం చేశారు. చెయిర్మన్ శ్రీ బుద్దూస్ పౌరసన్మాన పత్రం సమర్పించారు

భాషారాష్ట్రోద్యమానికి ఆంధ్రులు చూపిన బాట

విజయవాడ పౌర సన్మానసభలో కర్నాటక నాయకుడు శ్రీ దివాకర్ ప్రశంస

విజయవాడ, ఫిబ్రవరి 6: "ఒక పట్టణంలోని రెండు భాగాలను ఒక సారంగా ద్వారా కలపటం బహుశా ప్రపంచంలో ఎక్కడా జరగలేదేమో. ఆ మహా భాగ్యం ఒక్క విజయవాడ పట్టణానికి దక్కుతుందేమో, అది నిజంగా గర్వకారణం. ఎంతో దూరదృష్టితో జరుగబోవు పట్టణాభివృద్ధిని దీర్ఘదృష్టిగల పరిపాలకులు, అనసరమైన త్యాగాలు చేసి అటువంటి మహత్తర కార్యమును సాధించటానికి దోహదం చేస్తున్న పౌరులను యిందు లకు అభినందించాలి." అని యీ ఉదయం యిక్కడి పురపాలక సంఘ కార్యాలయంలో పౌరసన్మానాన్ని స్వీకరిస్తూ శ్రీ ఆర్. ఆర్. దివాకర్ ఉద్ఘాటించారు. పురపాలకసంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎల్. ఎ. బుద్దూస్ స్వాగతవచనం చదివి సమర్పించారు. ఈ పౌరసన్మాన సభకు డా. కె. ఎల్. రావు కూడా హాజరైనారు. ఈ పౌరసన్మాన సభకు ఎక్కువ మంది పౌరులు రాలేదు. చాలామంది పురపాలక సంఘ సభ్యులు కూడా రాలేదు.

సన్మానసభలంతా స్వాతంత్ర్య సమరయోధుడుగా, కర్ణాటక కాంగ్రెసు అధినేతగా, రచయితగా, పత్రికా నిర్వహకులుగా 'అధ్యాత్మ సకులు' శ్రీ దివాకర్ చేసిన సేవలను ప్రశంసించారు.

శ్రీ దివాకర్ తమ ప్రతివచనంలో, "విజయవాడను నేను దాటటం యిది రెండవ సర్యాయం. మొదటి సర్యాయం వచ్చినప్పుడు యీ పట్టణం పేరు బెజవాడ. అప్పుడు యావద్భారతంలో మారుమోగింది. మహాత్మా గాంధి అప్పుడు యిక్కడ జరిగిన సమావేశాలలో తేడా ఉన్నందున దేశానికంతకూ ఏకబంధించి ఒకే విధానాన్ని అవలంబించడంలో అనేక చిక్కులున్నాయి. ఉదాహరణకు చెప్పాలంటే మహారాష్ట్రలో సమృద్ధమైన, సమర్థవంతమైన పరిపాలనా వ్యవస్థ ఉంది. అందువల్ల ఆ రాష్ట్రం గుత్త సేకరణను, కొనుగోలు విధానాలను అమలు చేయగలదు. పరిపాలనా సౌలభ్యాల దృష్ట్యా వీటికి అనేక యితర రాష్ట్రాలలో అమలు చేయడం సాధ్యం కాదు.

"మండలాలకు సంబంధించి కూడా యిదే విధమైన చిక్కును ఎదుర్కోవలసి ఉంది. మండలాల ఏర్పాటు మంచిదే కాదన్న సూత్రాన్ని కేంద్రం ఆమోదించినప్పటికీ, వాటిని వెంటనే రద్దు చేయడం సాధ్యం కాకుండా ఉంది.

"ఆహార సమస్యకు సంబంధించిన చిక్కులన్నీ దేశం మొత్తం మీద ఆహారోత్పత్తి తక్కువగా ఉండడంతో వచ్చాయి. అందువల్ల మిగులు ప్రాంతాలపై భారం అధికం అవుతోంది. దీనికి తోడు ఇతర విధాల చిక్కులు కూడా ఉన్నాయి. అయితే ఒక విషయంపై మాత్రం నిర్ణయం జరిగింది. ఇంత వరకు పొందిన అనుభవం దృష్ట్యా చూస్తే, స్వేచ్ఛా వ్యాపారం సాధ్యం కాదు. అయితే పూర్తి సేకరణ విధానం ఒకటే దీనికి ప్రత్యామ్నాయ మార్గం కాదని కూడా స్పష్టమైంది.

"పూర్తి స్వేచ్ఛా వ్యాపారానికీ, పూర్తి సేకరణకు మధ్యే మార్గాన్ని అవలంబించడమే ఉత్తమం. అందువల్ల ఒక విధమైన కేంద్ర నిధి ఏర్పాటు చేసి, తరుగు రాష్ట్రాలకు సహాయం చేయాలనీ, మిగులు రాష్ట్రాలను అనవసరంగా యిబ్బంది పెట్టరాదనీ యిప్పుడు నిర్ణయించుకోవడం జరిగింది."



కరవుభత్యం సూత్రం సవరణ అవసరం

అఖిలభారత తపాలాశాఖోద్యోగుల మహాసభలో శ్రీ కె. జి. బోస్ విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 6 :

కరవుభత్యాన్ని మంజూరుచేసే పద్ధతిని సవరించాలని ధరల పెరుగుదలతో పాటు దానికి తగింట్లుగా కరవుభత్యం కూడా పెరగాలని, ఉద్యోగులు ఎంతగా కోరినా ప్రభుత్వం పెడచెవిని పెట్టివేదని, దాన్ కమిటిసిఫారసు చేసినా నిర్దిష్టమొత్తం సొమ్మును కూడా మంజూరు చేయలేదని, ఇది ఎంతో అసంతృప్తిని కలిగించిందని అఖిలభారత తపాలా సిబ్బంది (మూడవతరగతి) సంఘం అధ్యక్షుడు శ్రీ కె. జి. బోస్ నేడిక్కడ అఖిలభారత తపాలాశాఖోద్యోగుల మహాసభలో అధ్యక్షోపన్యాసమిస్తూ అన్నారు

శ్రీ బోస్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు : జాతీయ ఆదాయం, తలసరి ఆదాయం పెరిగిందని ప్రభుత్వం అంటోంది. నిత్య జీవితంలో మాత్రం ఇది కన్పించడంలేదు. ధనికులు మరింత ధనవంతులు అవుతున్నారు. పేదలు నిరుపేదలు అవుతున్నారు. సామ్యవాద సమాజం స్థాపనకు ఇది సరి అయిన మార్గంకాదు.

తాష్కెంట్ ప్రకటన తర్వాత పరిస్థితి మెరుగుపడింది. అందుచేత అత్యవసర పరిస్థితిని తొలగించే విషయాన్ని గురించి ప్రభుత్వం ఆలోచించాలి. అత్యవసర పరిస్థితి సాకుగా మా కోర్కెలను అమోదించడంలోను, ప్రభుత్వం ఉత్తరువులను అనులుజరపడంలోను నిర్లక్ష్యాలు విధించడం జరుగుతోంది.

తపాలా శాఖోద్యగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. తపాలాశాఖ సిగ్నలర్స్‌కు, టెలిగ్రాఫిస్టులకు ఇచ్చిన సౌకర్యాలను ఇవ్వడంలేదు.

సేవింగ్స్ బ్యాంకు వ్యవస్థలో తరచూ మార్పులు జరగడంవల్ల సిబ్బందికి అనేక సమస్యలు ఇబ్బందులు కలుగుతున్నాయి. మా సంఘంతోలోచించకమార్పులుచేస్తే ఎలాంటి బాధ ఉండదు. పోస్టాఫీసులలో సిబ్బంది పనిచేయడానికి తగినంత వసతి ఉండడంలేదు. తపాలా కార్యాలయాల భవనాల నిర్మాణంపై ఇంకా నిషేధం అలాగే ఉంది. సిబ్బందికి వసతి గృహాలను నిర్మించే విషయంలోకూడా పరిస్థితి ఏమీ మారలేదు.

ప్రాథమిక పాఠశాలలలో పనిచేసే సిబ్బంది

(మిగతా 3 వ పేజీలో)

సభలో గందరగోళం

సభా ప్రారంభానికిముందు మైసూరు ప్రతినిధివర్గం పెద్ద గందరగోళాన్ని లేవదీసింది.

తమకు వోటింగ్ హక్కులను ఇవ్వలేదని, వాటిని వెంటనే ఇచ్చి తీరాలని వారు పట్టుబట్టడం, దానిని మరికొందరు వ్యతిరేకించడంతో తీవ్ర వాగ్వివాదం చెలరేగింది. కొందరు చేతులు కలపడంకూడా సంభవించింది. సభాధ్యక్షులు తదితర నాయకులువచ్చి మైసూరు ప్రతినిధి వర్గానికి తగు హామీ ఇచ్చిన అనంతరము సద్దుమణిగింది. ఈ సమావేశానికు దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి దాదాపు 1500 మంది ప్రతినిధులు, ప్రత్యేకాహ్వానితులు పాల్గొన్నారు.

వియత్నాం సమస్య :

హవాయ్‌లో ఉన్నతస్థాయిని అమెరికా అధ్యక్షుని చర్చలు

హోనోలూలూ, ఫిబ్రవరి 6 :

దక్షిణ వియత్నాం నాయకులతోను, అమెరికా ఉన్నత సైనిక, దౌత్య ఉద్యోగులతోను మంతనాలు జరిపే నిమిత్తం అధ్యక్షుడు జాన్సన్ నేడిక్కడకు వచ్చారు

వియత్నాం విషయమై ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడినందునే శ్రీ జాన్సన్ ఈ చర్చలు జరుపుతున్నారన్న అభిప్రాయాన్ని ఉన్నత అధికార వర్గాలవారు వ్యక్తపరిచారు.

అధ్యక్షుడు జాన్సన్ వియత్నాం వదిలి లోని అమెరికా సైన్యాధికారి జనరల్ వెస్ట్‌మోర్‌లాండ్ ప్రభృతులు అమెరికా పక్షాన ఈ చర్చలలో పాల్గొంటారు.

దక్షిణ వియత్నాం నాయకులు నేటి రాత్రి ఇక్కడకు చేరుకుంటారు.

చర్చలలో దక్షిణవియత్నాం సైనికవర్గాలకు, ఆర్థికసహకారాలకు సహజాన ప్రాధాన్యం యివ్వడం జరుగుతుందని జనరల్ వెస్ట్‌మోర్‌లాండ్ అన్నారు.

—:o:—

గ్రీస్‌లో దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల సమ్మె

ఎథెన్స్, ఫిబ్రవరి 6 : వేతనాల పెంపుదలను కోరుతూ, గ్రీస్‌లో దేశవ్యాప్తంగా సెకండరీస్కూళ్ళలోని 8500 మంది ఉపాధ్యాయులు నిన్న నిరవధికసమ్మె ప్రారంభించారు. మూడువేల లక్షమంది విద్యార్థులు హాజరయ్యే 1000 స్కూళ్ళు ఈ సమ్మెవల్ల మూతపడ్డాయి.

'లూనా-9' ప్రసారాలు పూర్తి

టాస్ ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 6 : లూనా—9 పరిశోధనలు విజయవంతంగా పూర్తి అయినట్లు సోవియట్ వార్తా సంస్థ టాస్ నేడు ప్రకటించింది.

చివరి సారిగా లూనా—9తో రేడియో సంకేతాల సంబంధం 5వ తేదీ నాడు 16 గంటల నుంచి 17—41 గంటల దాకా (గ్రీన్‌విచ్ కాలమాన ప్రకారం) ఉన్నదని టాస్ ప్రకటించింది.

అనుకున్న కార్యక్రమం ప్రకారమే యీ లూనా- 9 కార్యక్రమం పూర్తి అయింది.

లూనా పంపిన ఫొటోలు చంద్రమండల ఉపరితల నిర్మాణాన్ని తత్వాన్ని తెలుస్తాయనడానికి యెంతైన ఉపయోగ పడుతవని శాస్త్రజ్ఞులు ప్రకటించారు.

గాంధి పర్వతంపై 10 లక్షల ఖర్చుతో మహాక్షేత్ర నిర్మాణం

కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు వివరణ

విజయవాడ, ఫిబ్రవరి 6 : గాంధి పని పోయినపుడు పండిత నెహ్రూ "గాంధి ప్రాణం పోయింది. కాని ఆయన వెలిగించిన జ్యోతి వెయ్యిసంవత్సరాలు గడిచినా అరిపోదు" అన్నారు. ఆ మాటలు మనం నిజం చేయాలంటే ఆయన ఉపదేశాలు అవగాహన చేసుకొని, మన హృదయాలలో ఆయన ఆత్మజ్యోతిని వెలుగొల్పుకొని, ఆయన జీవించినట్లు మనంకూడ జీవించాలి. ఆయన కేవలం సామాన్యమానవుడిగానే జీవించి, సామాన్యుడిగానే అనేక పోరాటాల్లో పాల్గొని, అనేక ఘనకార్యాలు సాధించి, మానవులలో పశువులతోపాటు అనేక లక్షణాలు సమాసంగావున్న మానవులలో దైవత్వం వుంది అని నిరూపించిన మహాత్ముడు అని యీ రాత్రి ఒక్కడ గాంధిపర్వతంమీద గాంధి చిత్రపట ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేసి, రెండవదశ మొక్కలనాటే కార్యక్రమాన్ని ప్రారంభంచేస్తూ, అఖిల భారత గాంధి స్మారక కేంద్రకమిటీ అధ్యక్షులు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ ఉద్ఘాటించారు. వేదస్వస్తి, కొరాన్, బైబిల్ ప్రార్థన. ఆకాశవాణి నిలయంద్వారా సుమధుర గీతాలాపన జరిగింది. గానంలో కార్యక్రమం ప్రారంభమయింది. ఆంధ్రప్రదేశ్ గాంధి స్మారకసంఘ అధ్యక్షులు డా. మేల్కోటే స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ కోదాటి నారాయణరావు గాంధిపర్వతంమీద సంకల్పించిన కార్యక్రమాన్ని వివరించారు. డా. కె. ఎల్. రావు ముఖ్యఅతిథిని పరిచయం చేశారు.

గాంధిపర్వతంమీద 10 లక్షల రూపాయిల ఖర్చుతో, ఒక మహాక్షేత్రం రూపొందబోతోంది. ధ్యానమందిరంతో చిత్రించే గాంధి జీవితం, 58 అడుగుల స్తూపం, ఆయన బోధనలనాటే మార్బుల్ శిలాఫలకాలు చెక్కడాలు, 14 మెట్లు, వెయిగు చూపించే మహా శ్వేతి, ఉద్యానవనం గ్రంథాలయం, విశ్రాంతి నివాసగృహ నిలయం మొదలగు హంగులతో యీ క్షేత్రం రూపొందుతోంది. గాంధి పర్వతంమీద నాటబడిన మొక్కలను నెడిపేయటం మహాఅపరాధం. అందరం బాధ్యత తీసుకొని అటువంటివి జరగకుండా రక్షించుకోవాలి అన్నారు డా. కె. ఎల్. రావు. ఈ రెండవదశ మొక్కలనాటే కార్యక్రమానికి యిప్పటికే 200 మొక్కలను వాగ్దానం చేసిన వ్యక్తులపేర్లను శ్రీ మల్లాది ఫణిభూషణ్ ప్రకటించారు. అలాగే శిలాఫలకాలు, — కూర్చొనే ఆసనాలకుకూడ విరాళాలు అర్థించారు. కనీసం 1 రూపాయైనా విరాళమిచ్చి యీ కార్యక్రమం జయప్రదం చేయాలని, ఆయన బోధలను ఆచరణలోపెట్టి ఆ మహాత్ముని చిరస్మరణీయుని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ దివాకర్ తమ ప్రసంగంలో యిలా అన్నారు : గాంధిజీని యిప్పుడు స్వాతంత్ర్య వీరుడుగా స్వాతంత్ర్యప్రదాతగా కొల్లాయి గుడ్డధారిగా, మేకపాలుత్రాగే వ్యక్తిగా చూడటంవల్ల లాభంలేదు. ప్రపంచ భద్రతకు క్షేమం, ప్రపంచప్రజల శ్రేయస్సు కాంక్షించి ఒక నూతన మార్గాన్ని చూపించిన వ్యక్తిగా, అర్థం చేసుకోవాలి. మరో 3 సంవత్సరాలలో ఆయన శతజయంతిని ప్రపంచం అంతా జరుపుకోబోతున్నాం. ప్రపంచం అంతట వివిధ దేశాల ప్రజలు ఆయన బోధనలపట్ల విశిష్టమైన ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. మానవ జాతి ఉద్ధరణకు మార్గదర్శిగా ఆయన్ను అవగాహన చేసుకుంటున్నారు. అనాదిగా వస్తున్న సత్యం, అహింస మొదలైన పంచ మహాత్రాలకు ఆయన మరో 6 మహాత్రాలు చేర్చి ఏకాదశ మహాత్రాలతో సంపూర్ణ మానవత్వం సాధించుకోవచ్చు అని సిద్ధాంతీకరించారు.

భగవంతుడంటే నాకు తెలియదు. మనం చూడలేదు అవమన్న. కాని సత్యాన్ని మేం చూడలేదు. నాకు తెలియదు అని ఎవరు అనలేరు. అందువల్ల సత్యమే భగవంతుడు అని ఆయన చెప్పారు. అహింస అంటే యుద్ధాలు చేయకుండా కూడ, పాపిలోకుండా మన శత్రువులను

(మిగతా 3వ పేజీలో)

మార్సిలో ఇందిర అమెరికా యాత్ర

ఢిల్లీ వర్గాల సూచన : తేదీ నిర్ణయంపై వాషింగ్టన్‌లో రాయబారి నెహ్రూతో చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 :

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మార్సిలేలారంభంలో వాషింగ్టన్ వెళతారని అధికారవర్గాలద్వారా నేడు ఇక్కడ తెలియవచ్చింది

శ్రీమతి గాంధి, అధ్యక్షుడు శ్రీ జాన్సన్ అతి ముఖ్యమైన పర్యటన జరిపే నిమిత్తం తేదీ నిర్ణయించేందుకు వైట్ హౌస్ అధికారులతోనూ, విదేశాంగ శాఖతోనూ, సంప్రదించవలసిందని వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూకు కోరటం జరిగింది.

శ్రీ బి. కె. నెహ్రూ, అధ్యక్షుడు శ్రీ జాన్సన్‌తో సమాలోచనలు జరిపిన తరువాత ప్రధానమంత్రి అమెరికా యాత్ర శీఘ్రంగా ఏర్పాటు కావాలన్న భావం వ్యక్తమవుతోంది.

శ్రీమతి గాంధితో మంతనాలు జరిపిన అనంతరమే భారతదేశానికి అమెరికా నుంచి భారీ సహాయం లభ్యం కాగలదని శ్రీ జాన్సన్, శ్రీ నెహ్రూకు స్పష్టం చేసినట్లు తెలియవచ్చింది.

అయితే ఆహార ధాన్యాల సహాయానికి మాత్రం ఈ మేరకు హామీ యివ్వలేదు.

భారత దేశంలో విదేశీ ప్రైవేట్ పెట్టుబడులకు గల ఆటంకాలు తొలగించగలమనీ, కొన్ని సంవత్సరాలలోగా ఆహార రంగంలో స్వయం సమృద్ధిని సాధించేందుకు భారతదేశం సకల చర్యలు తీసుకుంటుందనీ, శ్రీమతి గాంధి నుంచి శ్రీ జాన్సన్ "స్పష్టంగా హామీ" పొందగోరుతున్నారని తెలుస్తోంది.

బడ్జెట్ సమయంలోనే ఆర్థిక సహాయం విషయంలో అమెరికా నుంచి ఖచ్చితమైన హామీ పొందాలనీ, లేకపోతే విదేశీ ద్రవ్య పరిస్థితి విషమరూపం ధరించగలదనీ ఆర్థిక మంత్రి భావిస్తున్నారనీ, ప్రధాన మంత్రి త్వరలో అమెరికా వెళ్లడానికి ఇది కూడా ఒక కారణమని తెలుస్తోంది. (నా షెన్)

చైనా ఒత్తిడి బెదరింపులు

పెకింగ్ వైఖరిపై క్యూబా ప్రధాని ఫైడల్ కాస్ట్రో నిశిత విమర్శ

హవానా, ఫిబ్రవరి 6 : క్యూబా సైనిక దళాలలో సోవియట్ వ్యతిరేక సాహిత్యాన్ని ప్రవేశపెట్టడంద్వారా విద్రోహకర భావాలను కల్పించాలని కమ్యూనిస్టు చైనా యత్నిస్తున్నదని ప్రధాని కాస్ట్రో నేడు నిశితంగా విమర్శించారు.

బెదరింపులద్వారా లొంబరుచుకోవటానికి ప్రయత్నించటం, ఒత్తిడి చేయటం అత్యంత హేయమైన రీతిలో అనవసరమైన బందిపోటు తత్వం, సమన్వయాలపై కాలపాలనా వంటి విధానాలను చైనా అనుసరిస్తున్నదని క్యూబా ప్రధాని మన్నెస్సుడూ ఎరుగనంత తీవ్ర దోరణిలో విమర్శించారు.

క్యూబాకు బియ్యం సరఫరాలను తగ్గిస్తున్నట్లుగా చైనా ప్రకటించిన విషయం లిఖితరూపంలో డాక్టర్ కాస్ట్రో సైనికులగా విమర్శించారు.

కేవలం రాజకీయరంగాలను పురస్కరించుకుని అత్యంత క్రూరంగా ఆర్థికరంగంలో ప్రతీకారం నిర్వరుచుకోవటానికి పెకింగ్ ఒడి కట్టిందని కాస్ట్రో అన్నారు.

క్యూబా ప్రజలకు ప్రధాన ఆహారమైన బియ్యం సరఫరాల తగ్గింపుకు చైనా ఇయటికి చెబుతున్నా ఆర్థిక కారణాలు నిజమైనవి కావనీ, క్యూబా స్వేచ్ఛాసంరక్షణలోను, ప్రభుత్వ యంత్రాంగంలోని తదితర వర్గాలకు ప్రచార సాహిత్యాన్ని చైనా అందజేయటానికి రాయి అనుమతించకపోవటమే అసలు కారణమనీ కాస్ట్రో నిగ్గదీశారు.

కేరళ గవర్నర్‌గా సాహూ ప్రాణ స్వీకారం

తిరువనంతపురం, ఫిబ్రవరి 6 :

కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం.పి. మీనన్ శ్రీ సాహూకే గవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేయించారు. వారుగు నిమిషాలు జరిగిన ఈ ఉద్వాన్ని రష్యారో భారత మాజీ రాయబారి కె.పి.ఎస్. మీనన్, నగర మేయరు మొదలయిన ప్రముఖులు తిలకించారు.

కేరళ గవర్నర్ పదవికి రాజీనామా యిచ్చిన శ్రీ బెన్ స్వాగతంలో శ్రీ సాహూ నియమించబడ్డారు.

కేరళకు రాగానే విలేకరులతో శ్రీ సాహూ మాట్లాడుతూ సంక్షేమపథకాలు, లాభకరమైన పరిశ్రమలు, కార్మిక సంక్షేమం, ప్రజలకు సేవచేయటమే తమ లక్ష్యం అన్నారు.

కేరళ ప్రజలు అలసటలేనివారు, కోపంతోనూ పుట్టారని ఒక విదేశీ చెప్పగా, తాము యీ రెండింటిని నివారించటానికి గమనిస్తార్ అన్నారు. చివరలో జేజేస్ పలుకుతూ తాము యింకా ఏమీ చెప్పదలచుకోలేదని ఆయన అన్నారు.

పత్రికలపై ఆదుపు

కేంద్రం చర్యలు

బొంబాయి, ఫిబ్రవరి 6 : పత్రికా రంగ పరిశీలనకు, పత్రికా వెలువడడాన్ని తోడ్పడేటట్లు కొన్ని చర్యలను కేంద్రప్రభుత్వం ప్రకటించింది.

పత్రికా స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడానికి ప్రభుత్వం ఎటువంటి రూపాలను ఉపయోగించదు. పత్రికా సంస్థలు, పత్రికా వర్గాలు, పత్రికా ఉద్యోగులు, ప్రభుత్వ పత్రికా సంస్థలు, పత్రికా సంస్థలకు సంబంధించిన ఇతర వ్యక్తులు ఎవరైనా ప్రభుత్వ ఆదేశాలను పాటించవలసి వుంటుంది.

కావలెను

3 కెవుప్ AC జనరేటరు ఇంజనులో లేని విడిగా ఇంజను, డైనమోగాని ఫిట్చేరు రేటులో తెలియపర్చబడెను.

వాసంశెట్టి సూర్యనారాయణ,
భూపతిరావీధి, కాకినాడ—2

కావలెను

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన టేని తూర్పుగోదావరి విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో ప్రచారం చేయుదానికై లక్షితో, అనుభవితో పనిచేయగల యువతులు కావలెను. నెలసరి జీతము, కమీషన్‌కూడా ఇవ్వబడును. వివరాలకు: బాక్సు నెం. 4701, కేరాఫ్ ఆంధ్రపత్రిక, 7, తంబుచెట్టివీధి, మద్రాసు—1 కు వ్రాయండి.

చర్మవ్యాధులచే

బాధపడువారికి ముఖ్య విషయం:

మా ప్రధాన వైద్యులు
ఆర్.శంకరనారాయణన్, B.A;BL

ప్రసిద్ధ సిద్ధ వైద్యులు చర్మవ్యాధుల నిపుణులు ఈ క్రింది కేంద్రములకు వస్తున్నారు. తామరతెల్లమచ్చలు,చిడుము,నవాయుగ్గైరా వ్యాధులుగలవారు రోగిని సంప్రదించి ఔషధములు పుచ్చుకొనండి.

చిత్తూరు : 8—2—66 శాంతి విహార్, మెయిన్ రోడ్; కడప : 9—2—66 మైసూరు మాడరన్ కేఫ్, మెయిన్‌రోడ్. తిరుపతి : 10—2—66 &11—2—66 హోటల్ విజయ, రైల్వేస్టేషన్ సమీపం. నెల్లూరు: 12—2—66 మస్తాకోనులలాడ్జి. సంప్రదించవేళలు ఉ. 9–12 & సా.2–5

ANANDA VAIDYASALAI, PALNI (S.I.)

ప్రకటన

దివి తాలూకా వేకనూరు గ్రామ కాపురస్తుడు తుంగల అంకారెడ్డిగారికుమార్తె కృష్ణమూర్తి చేయు ప్రకటన— నాకు దమయంతిఅను భార్య యున్న నిర్మల, జానకీదేవిఅను యిద్దరుకుమార్తెలు యున్నారు. ఇతర సంతానము లేదు—

నాకు కొంత కాలము మంచి అవస్థతగా యుంటూ ఉన్నది— యిప్పటికి సుమారు ఒక సంవత్సరము మంచి మా గ్రామ కాపు రస్తుడున్నూ వా భార్యకు పినతల్లి అల్లుడు, అయిన మాదివాడ పున్నయ్య కుమార్తు అయిన బసవయ్య, నేను యింటివద్ద ఉన్నప్పుడు, లేనప్పుడు కూడా మా యింటికి తరుగుగా వచ్చి పోతూ ఉన్నాడు. వాకు జబ్బుచేసిన తర్వాత రాత్రుల్లూ ఇంటివద్దనే పరుంటూ ఉండేవాడు. నా భార్యా వా యందు ప్రేమగా ఉన్నట్లు నటిస్తూ ఉండేది. వాకు జబ్బుచేసిన తరువాత నా మాట వినక నా యందులక్ష్యము లేక మాదివాడ బసయ్యతో అత్యంత స్నేహముతో ఉంటూ వచ్చినది. నా తాలూకు భావ రేఖలున్ల గ్రామంలో RS.NO. 131/1లు యు 0-57 సెంట్లు D.NO. 129/1 యు 0-79 సెంట్లు మొత్తం యు1—36 సెంట్లు నా మైనరు కుమార్తెలకు గార్డియన్‌గానూ తాతుమాని ఫిర ది 6—11—65వ తేదీన దఖలు దస్తావేజు వ్రాయించి యిచ్చియున్నాను అప్పటి నుండి నా భార్యన్నూ ఆమెబావ మాదివాడ బసవయ్యయున్నూ నాపైన క్రోధము వహించి నా యందు ద్వేషముగా ఉంటూ ఉన్నారు. వాకు నీరసము హెచ్చుగా ఉన్నందున నన్నూ నా భార్య చెడు ప్రవర్తనలో ఉండుటవలనన్నూ నా తాలూకు వేకనూరు గ్రామంలోని ఆస్తులయందు నా తదనంతరము హక్కున్ను భావదేవరపల్లి గ్రామంలోని ఆస్తి యందు సంపూర్ణ హక్కులున్నూ కలుగజేస్తూ నా కుమార్తెల పేర ది 30—12—1965వ తేదీన దఖలు దస్తావేజు వ్రాయించి రిజిష్టరు చేసియున్నాను. అప్పటి లగాయతూ నా భార్యకున్నూ మాదివాడ బసవయ్యకున్నూ నా యందు ద్వేషము హెచ్చు అయినది. యిప్పటికి సుమారు 13, 14 రోజుల క్రిందట రాత్రిపూట నేను నిద్రపోవుచుండగా నా భార్యయున్నూ మాదివాడ బసవయ్యయున్నూ నన్నులేపి ఏమి వ్రాయని తెల్ల కాగితములమీదను రెవిన్యూ బిళ్లలు అంటించిన తెల్లకాగితములమీదను పొట్టంపు కాగితముల మీదను సన్నని చందెపడని ఛయ పెట్టి నా చేత బలాత్కారముగా నా సంతకములు చేయించుకున్నారు. యీ సంగతి నా మామగారికి చెప్పగా ఆయన వచ్చి నా భార్యను మందలించి తన ఇంటికి తీసుకొని వెళ్లినాడు, నాభార్య తనపుట్టింటిలో ఉండుటకు నిరాకరించి స్వేచ్ఛగా మాదివాడ బసవయ్యఇంటిలో ఉన్నది.

మాదివాడ బసవయ్య ప్రోత్సాహముతో బసవయ్య తమ్ముడిచేత ఒక అక్రమ రిపోర్టు యిప్పించినారు. పోలీసువారువచ్చి యంక్వయిరీ చేసినారు నా భార్యా దడుయంతిని ఆమె బావ మాదివాడ బసవయ్య యున్ను నన్ను భయపెట్టి నాచేత బలవంతముగాను అక్రమముగాను నా సంతకములు తీసికొన్న విషయ వ్రాయని కాగితములు మీద, జబ్బు నష్టపరచని, అక్రమ లాభమును పొందవలెనే దురుద్దేశ్యముతో అక్రమ దస్తావేజు సృష్టించి ప్రయత్నములో ఉన్నట్లు తెలియుచున్నది. మాదివాడ బసవయ్య అక్రమముగా ఎట్టి హక్కు లేనిదే నాభార్యచేత మరూరు యు. 0—57 సెంట్లు క్రయము వ్రాయించుకొన్నట్లు తెలియుచున్నది. నా ఆస్తులయందు నా భార్యకు గాని మాదివాడ బసవయ్యకున్నూ గాని ఎట్టి హక్కులు లేవు. నేను లోకులను ఎవరికిన్ని ఏమి బాకీలు లేవు. వారి మోసపు మాటలునమ్మి ఎవరు ఎట్టి వ్యవహారములు లోపికి దిగగూడదనీ, అలా చేసినచో నష్టపడుదురని అందరికి తెలియుదునుగా తెలియపర్చడమైనది

పొట్టంగల కృష్ణమూర్తి వ్రాలు,
తేదీ, 4—2—66

కావలెను

టెలిఫోన్ ఆపరేటర్లు, టెలిగ్రఫిస్టులు,సిగ్నల్స్, వైర్‌లెస్ ఆపరేటర్లు ఉద్యోగములకు ట్రైనింగ్ యివ్వబడును. పూర్తి వివరములకు విద్యార్హతలు తెలుపుతూ25పైసలు పంపగలెం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలిటెక్నాలజీ(Regd & Recognised)ఇన్నీసుపేట,రాజమండ్రి

అమ్మకము

ఫిలిమ్‌డైరీ,1966:తెలుగు హిందీ సినీతారల తాజాచిరునామాలు, నటజీవిత విశేషాలతో,నటి సావిత్రి వర్ణముఖచిత్రంతో వెలువడింది. వెల రు1—25.మూన్‌లైట్ పబ్లికేషన్స్,నెల్లూరు

కావలెను

తక్షణం SPBVD. సభా హైస్కూలు ఉప్పరపల్లె, మాధవరం (పోస్టు), కడప (జిల్లా)లో చేరుటకు ఒక జూనియర్ గ్రే. తెలుగు పండిట్ కావలెను. అప్లికేషన్లు పరిశ్రాండెంటుకు పంపుచు కడపజిల్లా DFO కాపీ పెట్టవలెను. M N వెంకటయ్య, ప్రెస్సిడెంటు.

కాకినాడ మునిసిపాలిటీ

నోటీసు

ఆయుర్వేద వైద్యశాలలో కాంపౌండర్గా పనిచేయుటకు (స్త్రీలు మరియు పురుషులు) 22—2—66 లోగా ఈ క్రింది పంతకము దారునివే దరకాస్తులుకోరబడుచున్నవి. ప్రస్తుతమునకు ఈఉద్యోగములుతాత్కాలికము. కాని కొలదికాలములో శాశ్వతముచేయబడవచ్చును.

జీతముస్కేలు రు. 70—2—100 పరియు సాధారణ అలవెన్సులు.

అర్హతలు : (ఎ) ఆయుర్వేదికునందు కాంపౌండరు అర్హతనిచ్చు డిప్లొమో.
(బి) III ఫారము
(సి) 30 సంవత్సరములు వయసు వచ్చి యుండరాదు.

(సం) మిర్జాలవ్వల్ బేగ్,
సెక్రటరీ & స్పెషల్ ఆఫీసర్

సి. పి. డబ్ల్యు. డి., నాగపూర్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, నాగపూరు సెంట్రల్ డివిజన్, సి.పి.డబ్ల్యుడి,నాగపూరు వారిచే, హైదరాబాద్‌నందు మెడికల్‌స్టోర్సు డిపో కట్టుటకుగాను పిలువబడిన టెండర్లు హైదరాబాద్‌నందు అందుకొనుటకు,తెరుచుటకు నిర్ణయించిన ఆఖరు గడువు తేదిని 16—2—66 వరకు పొడిగించడమైనది.ఎస్టిమేటు విలువ రు. 5,97,711. ధరావత్తు సొమ్ము రు. 11,954. టెండరు డాకుమెంట్లు అసిస్టెంటు ఇంజనీరు, హైదరాబాద్ సెంట్రల్ సబ్‌డివిజన్, నెం. 1 సెంట్రల్ పి. డబ్ల్యు.డి. సుల్తాన్‌బజారు, హైదరాబాద్‌వారి ఆఫీసునందినాని, పై ఆఫీసునుండి గాని రు. 15/-- చెల్లించి (తిరుగు జమరాదు) 14—2—66 తేదీ సా. 4 గంటలవరకు పొందవచ్చును. ఇతర వివరములకు 22.1.66 తేదీగల ఇండియన్ టెండర్జర్నల్ చూడవలెను.

కరవుభత్యం హెచ్చింపు: కేంద్ర సిబ్బంది అసంతృప్తి

సబ్సిడీఇచ్చి నిత్యావసరసరుకులు సప్లయ్ చేస్తేనే పరిస్థితి బాగుపడుతుందని భావం

మద్రాసు, ఫిబ్రవరి 6 :

కేంద్ర ప్రభుత్వం తన సిబ్బందికి కరువుభత్యం పెంచుతూ చేసిన ప్రకటనవల్ల ఉద్యోగులు, వారి నాయకులు తీవ్ర అసంతృప్తివ్యక్తంచేశారు సబ్సిడీఇచ్చి నిత్యావసరసరుకులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులందరికీ సరఫరా చేస్తేతప్ప జీవనవ్యయం పెరిగిపోయినవల్ల ఏర్పడిన పరిస్థితి చక్కబడదన్న భావాన్ని కూడా వారు వెల్లడించారు.

ఐ. ఎన్. టి. యు. సి. ప్రధానకార్యదర్శి శ్రీ జి. రామానుజం కేంద్రప్రభుత్వ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఇలాఅన్నారు: 'ఇప్పుడు కరువుభత్యం పెంచినందువల్ల ప్రభుత్వానికి అదనంగా రు 25 కోట్లు ఖర్చుఅవుతున్నది. అయినప్పటికీ నిత్యావసర సరుకుల ధరలలో కలిగిన పెరుగుదల ప్రభావాన్ని ప్రభుత్వం పూర్తిగా తొలగించలేదన్న అసంతృప్తి ఉద్యోగులకు ఏర్పడింది సబ్సిడీఇచ్చి చౌకదుకాణాలద్వారా నిత్యావసర సరుకులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులందరికీ సరఫరా చేయటం ధరలను అదుపు చేయడానికి ఒక మార్గం. చౌక దుకాణాలు ఏర్పాటు చేయాలన్న సూచనను మూడు సంవత్సరాల క్రితమే త్రైపాక్షిక సమావేశం బలపరచింది. నిత్యావసర సరుకులను చౌక దుకాణాల ద్వారా నిర్ణీత ధరలకు సరఫరా చేయనంతకాలం జీవనవ్యయ సూచిక పెరగటం ఖాయం."

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ప్రభుత్వ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ కొద్ది జీతగాళ్లకు రు. 5 మాత్రమే ఇవ్వటం "వచ్చిఅన్యాయ" మన్నారు.

"కరువు భత్యంలో ఇప్పుడు చేసిన పెంపు కానికి, జీవనవ్యయానికి ఎక్కడా సంబంధం లేదు. దేశవ్యాప్తంగా ఆందోళన జరుగుతుందని విన్పించేస్థాయిలో చెప్పవచ్చు" అనికూడా ఆయన అన్నారు.

ప్రభుత్వ ప్రకటన "ఏమాత్రం సంతృప్తికరం లేదు"ని అఖిలభారత రేవు కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎన్. అర్. కుంకర్ని వ్యాఖ్యానించారు.

"ద్వితీయవేతన నిర్ణయం సంఘంసిఫార్సులను అమలుచేసే విషయంలో ప్రభుత్వం తన వాగ్దానాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రభుత్వోద్యోగులో కొద్దిమంది గ్రేడ్లకు ఇప్పుడిచ్చిన రు. 5 లు ధరల పెరుగుదలకు ఏమాత్రం తగినట్లుగా లేదు" అని కూడా ఆయన అన్నారు.

రాష్ట్రప్రభుత్వాల వెఖరి: శ్రీరాములు విమర్శ

రాజమండ్రి, ఫిబ్రవరి 5: కరువుభత్యం విషయంలో దాస్ కమిషన్ రూపొందించిన సూత్రాన్ని కేంద్రప్రభుత్వం ఆమోదించినప్పటికీ, ముఖ్యమంత్రులు దానిని వ్యతిరేకించటం ఏమాత్రం సమంజసం కాదని రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు నేటి సాయంత్రం ఇక్కడ ఒక సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

సమావేశానికి 400 మంది నాలుగవ తరగతి ఎన్. జి. వొ. లు ఉపాధ్యాయులు హాజరయ్యారు. స్థానిక ఎన్. జి. వొ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ మల్లంపల్లి శివప్రసాదరావు అధ్యక్షత వహించారు.

శ్రీ శ్రీరాములు తమ ప్రసంగం కొనసాగిస్తూ,"కరవుభత్యం" అన్న పదాలను కొందరు ఉన్నతాధికారులు సక్రమంగా అర్థం చేసుకొనకపోతే వుండుకు విచారం వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులు సాగిస్తున్న "విరోచిత పోరాటా"నికి ఐయాజహోరులర్పించారు.

తాడిపత్రి పినాకిని కాల్వ త్రవ్వకానికి రు 21 వేలు

తాడిపత్రి, ఫిబ్రవరి 5: తాడిపత్రి పినాకిని కాల్వ త్రవ్వకానికిగాను అనంతపురం క్షామనివారణ సంఘము రు. 21 వేలు మంజూరు చేసింది.

కలెక్టరు శ్రీ వి. నారాయణరావు పాలెమడ గ్రామానికి వెళ్లి కాల్వ సంగతి పరీక్షించి, కాల్వ పునరుద్ధరణకుగాను రు 21 వేలు మంజూరు చేయించారు.

నాగులతో నాట్యం

రంగూన్, ఫిబ్రవరి 6: త్రాచు పాముతో సరసాలాడటం సూసే వారికి వెడుకేగాని చేసే పనితకు మాత్రం ప్రాణాపాయమే. ఇదా బూవారం రంగూన్‌లోని జంతు ప్రదర్శనశాలలో వార్షికోత్సవం సందర్భంలో ఒకస్త్రీ నాగులతోఆడుతూ మధ్యమధ్య వాటిని ముద్దాడుతూకూడా చూపరులకు వెడుక చేస్తున్నది. ఆమెనడుముకు కటి, భుజాలకు వెలోకటి వంతున నల్లత్రాచులను చుట్టుకుని నిర్భయంగా నవ్వుతూ ఆడగలుగుతున్నది. ఈమె పాములను ఆడించే విద్యలో శిక్షణ నిచ్చే బర్మాలో అతి గొప్పదైన "పాపా" పర్వతాలలో ఈ ఇంద్రజాలాన్ని అభ్యసించి వచ్చినదట.

గుంటూరులో శనివారం సాయంకాలం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తున్నప్పటి దృశ్యం.

ఆంధ్ర గ్రంథాలయ మహాసభలు ప్రారంభం

కాలేజీ లైబ్రేరియనుల సభలో జీతాలు - స్కేళ్లు విషయమై అభ్యర్థన

విజయవాడ, ఫిబ్రవరి 6: "గ్రంథాలయ ఉద్యమ లక్ష్యం మానవుని ఉత్తమోత్తముని గా రూపొందించి సంపూర్ణ మానవత్వాన్ని పాదించటమే" అని యీ ఉదయం యిక్కడ వెలిదండ్ల హనుమంతరావు గ్రంథాలయంలో 31 ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ మహాసభలకు నాందిగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తూ డా. మేల్కోటే ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రాంతములోని అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరైనారు. మానవ జీవితమే ఒక మహా గ్రంథమని, అందువల్ల మానవ సమాజమే ఒక మహా గ్రంథాలయం అన్నారు. మానవుని జీవితాన్ని నైతిక పథాన్ని దిద్ది అతని దినచర్యను వివిధ సమస్యల పరిష్కారంలో అడుగు ప్రదర్శించే విధానాన్ని పరిదిద్దగలది ఒక గ్రంథమే అన్నారు. గ్రంథాలయాధికారి విజ్ఞాన పిపాసులకు ఒక స్నేహితుడు, గురువు, తత్వవేత్త అని పేర్కొన్నారు. ఎవరికి ప్రయోజనకరమైన గ్రంథాలను ఆయా వ్యక్తులకు ప్రసాదించి వారి జీవితాన్ని పరియైన పంథాలో పెట్టగల మార్గదర్శి ఆయన అని స్పష్టం చేశారు.

గ్రంథాలయపు పతాకం అనగా సరస్వతాన్ని శ్రీ మాగంటి బాపినీడు ఆవిష్కరించారు.

తరువాత డా. మేల్కోటే గ్రంథాలయ మహాసభల అధ్యక్షుని ఏర్పాటైన ఆంధ్ర కాలేజీ లైబ్రేరియన్ల ద్వితీయ మహాసభను ప్రారంభం చేశారు. స్టేట్ లైబ్రెరికి చెందిన శ్రీ టి. వెంకటరమణయ్య అధ్యక్షత వహించారు. శ్రీ బాపయ్య ప్రార్థనగీతం ఆలాపించారు. శ్రీయుతులు రాఘవేంద్రరావు, హబిబుల్లాఖాన్ గోవిందరావు మొదలగు వారు లైబ్రేరియన్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కళాశాలల్లో విద్యార్థులు సక్రమంగా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని పూర్తి ప్రయోజనం పూర్తి ప్రయోజనం సాధించటానికి ఎక్కువగా ఉపకరించే (గ్రంథాలయాధికారికి(లైబ్రేరియన్) హోదా వేతనం పెరగాలని, విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ వారు సిఫార్సు చేసిన వేతనం యివ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించారు. ఈ తీర్మానాన్ని శ్రీ పాతూరి నాగభూషణం ప్రతిపాదించారు. శ్రీ మధుసూదనరావు వందన సమర్పణ చేశారు. ఈ ప్రసంగాలలో లైబ్రేరియన్లు కాలేజి లైబ్రేరియన్లు, లోకల్ లైబ్రరీ ఆథారిటీ లైబ్రేరియన్లు, స్టేటు లైబ్రరీ లైబ్రేరియన్లు అని మూడు తరవాలుగా ఉన్నారని యిందులో ఏ ఒక్క తరగతికి యితర తరగతులలో సంబంధం లేదన్నారు. కాలేజీలైబ్రేరియన్ల విషయం కొంచెం మెరుగ్గా ఉంగన్నారు. విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ వారు 200— 500 రూపాయలను ఒక గ్రేడు, 300—600 మరొక గ్రేడు, 400—700 యింకొక (గ్రేడుగా సిఫార్సు చేశారని కాలేజీ లైబ్రేరియన్లు కొంత ఆందోళన సాగించి మొదటి సిఫార్సు ప్రకారం జీతం స్కేలు సాధించుకోగల్గారన్నారు. లోకల్ లైబ్రరీ అథారిటీ లైబ్రేరియన్ల స్కేలు నామోషిగా ఉంటున్నదని, 120—200 రూపాయల స్కేలు అని వివరించారు. యు. డి. సి. స్కేలు, వీరు తమ క్రింద యు. డి. సి. లుగా పని చేస్తున్నవారికి అర్హత్లు కూడా చేసే అధికారాలు ఉన్నా యిద్దరికీ జీతం మాత్రం సమానమే అన్నారు. ఇటువంటి శోచనీయ పరిస్థితి ప్రపంచంలో ఎక్కడా ఉండదు అన్నారు.

సభాధ్యక్షులు తమ ప్రసంగంలో ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందిన కారణంగా గ్రంథాలయం, లైబ్రేరియన్ల పాత్ర చాలా మారిందని యిది వరలో గ్రంథాలను జాగ్రత్తగా సంరక్షించటమే విధిగా వున్న లైబ్రేరియన్ యిప్పుడు విద్యార్థికి స్నేహితుడు. సన్నిహితుడు, శ్రేయోభిలాషి అయినాడు అన్నారు. గ్రంథాలయం ఒక సమాచార కేంద్రమే కాక, ఒక విజ్ఞాన కేంద్రంగా రూపొంది ప్రజా విశ్వవిద్యాలయంగా నిర్వహింపబడుతోంది అన్నారు.

లాహోర్, ఫిబ్రవరి 6 : నిన్న ఇక్కడ ప్రారంభమైన ప్రతిపక్షాల జాతీయ మహాసభ కార్యక్రమం విదేశ ప్రమాణాన్ని పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం నిషేధించింది.

గత సెప్టెంబర్‌లో అమలులోనికి వచ్చిన పాకిస్తాన్ రక్షణ నిబంధనల క్రింద ఈ మేరకు ఉత్తరువు జారీ చేసింది.

క్రీడారంగం

ప్రేమ్‌జిత్ లాల్‌కు ఆంధ్రలాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : నేడిక్కడ పతేదాన్ స్టేడియంలో జరిగిన టెన్నిస్ పోటీలో ప్రేమ్‌జిత్‌లాల్ జపాన్ ఆటగాడు కోజివాటన్‌బెపై 6—2, 12—10 స్కోరుతో గెలుపొంది ఆంధ్రప్రదేశ్ లాన్ టెన్నిస్ పురుషుల సింగిల్స్ ఛాంపియన్‌షిప్ కైవశం చేసుకున్నారు.

డబుల్స్‌పోటీలో గ్రీస్‌కుచెందిన ఎన్. కలోగోరోప్రపిస్, కొలంబియాకుచెందిన విలియం అల్వారస్‌లు జపాన్ ఆటగాండు ఖిగురో, వాటన్‌బెలపై 2—6, 12—10, 6—1 స్కోరుతో గెలుపొందారు.

సంతోష్ ట్రాఫీ

సెమి ఫైనల్స్‌కు ఆంధ్ర చేరిక

త్రివేండ్రం, ఫిబ్రవరి 6 : ఆంధ్రజట్టు నేడు కేరళను 1—0 గోలుల తేడాలో వోడించి, సంతోష్‌ట్రాఫీ ఫుట్‌బాల్ పోటీ సెమిఫైనల్సుకు చేరుకున్నది.

గాంధీనగరం క్రికెట్ క్లబ్ నూతన కార్యవర్గం

విజయవాడ, ఫిబ్రవరి 6: గాంధీనగరం క్రికెట్‌క్లబ్ సర్వసభ్య సమావేశం విన్న ఇక్కడ శ్రీ పి. హరినాథరావు అధ్యక్షతన జరిగింది. ఈ క్రిందివారిని నూతన కార్యవర్గానికి ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు: శ్రీ ఎర్లపెద్ది వెంకటసుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడు డాక్టర్ డి మోహన్ దాస్, కార్యదర్శి శ్రీ ఎ.గోవిందరాజులు, సహాయ కార్యదర్శి— శ్రీ పి హరినాథరావు, సభ్యులు: శ్రీయుతులు ఎం బ్రహ్మయ్య, అకురాతి వెంకట్యేశ్వరరావు, కె. వి. ఎస్. అప్పారావు, బి. ఎల్. నారాయణ, ఎం. సుబ్రహ్మణ్యం.

అంతకుముందు కార్యదర్శి శ్రీ డి. గోవిందరాజులు నివేదిక సమర్పించారు. శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, డాక్టర్ భాభా మృతికి సంతాప తీర్మానాన్ని వ్యక్తం చేశారు.

397 పరుగులకు మైసూరు ఆలౌట్

బెంగుళూరు, ఫిబ్రవరి 6 : రాజస్థాన్, మైసూరుజట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న రంజీట్రోఫీ క్రికెట్ సెమీఫైనల్స్‌లో మైసూరుజట్టు నేడు తన మొదటి ఇన్నింగ్స్‌లో 397 పరుగులకు ఔట్ అయింది.

క్రీడాకారులకు జాతీయ బహుమతుల పోటీ

గ్వాలియర్, ఫిబ్రవరి 6 : కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ జాతీయబహుమతులను ప్రదానం చేయడంలోనం వివిధ ఆటలలో లేవు 14 నుంచి 16 వ తేదీ వరకు ఝాన్సీ లక్ష్మీబాయ్ వ్యాయామ కళాశాలలో పోటీలను నిర్వహిస్తారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 50మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటారు.

జవుళి మిల్లుల స్థాపన నిర్వహణకు సమగ్ర శాసనం

పరిశీలన బృందానికి చేనేత కాంగ్రెస్ సూచన

హైదరాబాదు, ఫిబ్రవరి 4: మర మగ్గాలతో సహా జవుళి మిల్లుల స్థాపనకు, నిర్వహణకు సంబంధించిన సమగ్రశాసనం చేయాలని జవుళి కమీషనర్ కార్యాలయ పునర్నిర్మాణం గూర్చి పరిశీలించుటకు భారత ప్రభుత్వంవారు నియమించిన బృందానికి ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్, ఆంధ్రా చేనేత సహకార సంఘం సూచించారు.

ఈ సూచనను చేస్తూ శ్రీ ప్రగడ కొటయ్య, శ్రీ ఆర్. జగన్నాథం మిల్కులో నేత విభాగమును విస్తృతం చేసినా మరమగ్గాల స్థానే ఆటోమాటిక్ మగ్గాలను అమర్చినా చేనేత పరిశ్రమ దెబ్బతినిపోవడం తథ్యమని అన్నారు. ఈ పరిస్థితులలో మిల్కులకు వెలువల మరమగ్గాలను అధికం చేయడం వాంఛనీయం గాదని తెలియజేశారు.

అంతేగాక చేమగ్గాల స్థానే మరమగ్గాలను ఎక్కువ చేయడం మంచిది కాదు. చేనేత పరిశ్రమలో వున్న రెండు కోట్లమందికి ఉద్యోగం కల్పించే పరిస్థితిలో దేశం లేదు. చేనేతకుగల ఉద్యోగ కల్పనాశక్తిని, ఉత్పత్తి తత్పరతను గమనించి వానిని మిల్కులను, మరమగ్గాల పోటి నుండి రక్షించడం అవసరం. కొన్ని రకాల వస్త్రాల ఉత్పత్తిని చేమగ్గాలకు కేటాయిస్తే తప్ప మిల్కుల పోటీనుండి చేమగ్గాలను రక్షించడం సాధ్యంకాదని పరిశీలన బృందానికి వారు తెలియజేశారు.

దోవతులు, చీరెలు (రంగు, అడ్డకం) నేతను చేమగ్గాలకు కేటాయించాలనీ దేశంలో కావలసిన దోవతులును, చీరెలను చేమగ్గాలు ఉత్పత్తి చేయగలవని వారు పరిశీలన బృందానికి వివరం చేశారు.

——:o:——

కేరళ ఆహార విషమ స్థితి

గోవిందమీనన్ ప్రకటన

ఎర్నాకులం, ఫిబ్రవరి 6 : పది రోజులు కేరళలో పర్యటించిన కేంద్ర సహాయ ఆహార మంత్రి శ్రీ పి. గోవింద మీనన్ తాము రాష్ట్రంలోని ఆహార క్లిష్టతను అర్థం చేసుకున్నామని విలేఖర్లకు చెప్పారు. "సాధ్యమైనంత వెంటనే బియ్యం సరఫరా అయ్యేలా చూడటమే అవసరమని" ఆయన అన్నారు.

"పాత సేకరణ, లెవీ విధింపు విషయంలో కూడా రైతులు అన్ని చోట్లా ఒకే విధంగా తమ కష్టాలను చెప్పుకున్నారు" అని కూడా శ్రీ మీనన్ అన్నారు. "ఏకైక యీ విషయంలో ప్రభుత్వం మార్పులకు అవకాశాలు ఉన్నాయేమో చూడాలని" ఆయన అన్నారు.

"సుమారు 50 శాతం దాకా లోటు రాష్ట్రంగా కేరళ ఆహార పరిస్థితి ఉన్నట్లు" ఆయన పేర్కొన్నారు.

హైదరాబాదు, ఫిబ్రవరి 5 : శ్రీమతి ఇందిరా రామారావు, శ్రీ మహమ్మద్ హబీబుద్దీన్ మహమ్మద్ ఈ వేళ ఉదయం గవర్నర్‌ను కలుసుకున్నారు.

సాయంత్రం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి గవర్నర్ అధ్యక్షత వహించారు.

ప్రాచీన గ్రంథాలయాల పునరుద్ధరణ

అవశ్యకతపై మంత్రి చెంచురామానాయుడు వివరణ

బెంగళూరు, ఫిబ్రవరి 6 : ఈ పట్టణంలో పురుద్ధరించిన సరస్వతి గ్రంథాలయానికి రాష్ట్ర పురపాలక వ్యవహారాల మంత్రి శ్రీ ఎస్. వెంకటరామానాయుడు ఇటీవల ప్రారంభోత్సవం జరుపుతూ, ప్రాచీన గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలనీ, యిలాంటి గ్రంథాలయాలు దేశంలో చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు.

సభకు శ్రీ పి. వెంకటరాయశర్మ అధ్యక్షత వహించారు.

గ్రంథాలయం అధ్యక్షుడు శ్రీ టి. లక్ష్మీ నరసింహస్వామి స్వాగతం చెప్పారు.

గ్రంథాలయ చరిత్రను శ్రీ సి. వి. ఎస్. శాస్త్రి వివరించారు.

ఈ గ్రంథాలయం అభివృద్ధికి ఇరవై ఏళ్లపాటు కృషి చేసిన కీర్తిశేషులు గడియారం రామశిరోమణి చిత్తర్వును జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ లోండా నారపరెడ్డి ఆవిష్కరించారు.

సుప్రసిద్ధ పండితులు శ్రీ ముక్తినూతల వేంకటకృష్ణశాస్త్రి పురపాలక సంఘ మాజీ అధ్యక్షుడు శ్రీ ధారా గోపాలశాస్త్రి నూతన వస్త్రాలతో సత్కరించారు.

మంత్రి మాట్లాడుతూ, గ్రామాలకు మంచినీటి సరఫరా చేసే పథకాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందనీ, కాని అత్యవసర పరిస్థితి దృష్ట్యా వీటిని నిస్తుతానికి నిలిపి వేయవలసి వచ్చిందనీ అన్నారు.

ఒంగోలును సర్వ విధాలుగా అభివృద్ధి చేయడానికి తోడ్పడ వలసిందిగా మంత్రికి శ్రీ నారపరెడ్డి విజ్ఞప్తి చేశారు.

గ్రంథాలయ కార్యదర్శి డాక్టర్ ఎం. వి. ఎల్. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

ఒంగోలు కు మంత్రి మీర్ అహ్మదాలీ రాక

ఒంగోలు, ఫిబ్రవరి 6 : రాష్ట్ర హోం శాఖా మంత్రి మీర్ అహ్మద్ అలీ ఖాన్ యిటీవల ఇక్కడికి వచ్చినప్పుడు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ నిర్మాణ కార్యక్రమాలను చేపట్టవలసిందని కోరారు.

కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి స్వాగతం చెప్పారు.

కొత్తజిల్లాకు ఒంగోలును కేంద్రం చేయవలసిన అవసరాన్ని గురించి శ్రీ సి. వి. ఎస్. శాస్త్రి, శ్రీ టి. ఎల్. ఎన్. స్వామి మంత్రికి వివరించారు.

మంత్రి పట్టణంలో పనులను చూశారు. అక్కడ షెకు అజీజు మొహిదిన్ స్వాగతం చెప్పారు.

అక్కడి ముస్లిం సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, వాక్పు అస్తులను స్వార్థత్యాగంతో నిర్వహించాలని చెప్పారు.

(స్వ వి)

గుడివాడ

గుడివాడలో కవిమిత్రమండలి యాధ్వర్యమున యిటీవల కాళిదాసవిరచిత శాకుంతల నాటకమును గురించి విమర్శనాత్మకమైన సాహిత్యగోష్ఠి జరిగింది. సభకు శ్రీ పెయ్యేటి వెంకట్రావు అధ్యక్షత వహించారు. శ్రీ జి. వి. రాఘవరావు దైవ ప్రార్థనతో సభ ప్రారంభమైనది. సాహిత్యవిమర్శకుడు మాచిరాజు వెంకటకృష్ణశర్మగారు కాళిదాసవిరచిత శాకుంతల నాటకములోని పలు విషయములను విమర్శనా పూర్వకముగా చెప్పి సభ్యుల నానందింపజేసిరి.

శ్రీయుతులు పెద్దింటి, రామమూర్తి, కోదూరి శ్రీరాములు, యల్లంరాజు విజయరామయ్య, తాడినాడ రామమోహనరావు, సూరపనేని శోభనరావ

విజ్ఞాన వికాసానికి గ్రంథాలయాల తోడ్పాటు

—శ్రీ దివాకర్ వి రణి

విజయవాడ, ఫిబ్రవరి 6: దేవాలయం వంటి పవిత్రమైన గ్రంథాలయంకూడ యీ రోజుల్లో వ్యాపారపన్న అయిపోతోంది. ఎత్తుగ కవిసమ్మేళనాలే పుస్తకాలే గ్రంథాలయాల్లో కొంటున్నారు. అందువల్ల గ్రంథాలయాలలో గ్రంథాలు తప్పించే బాధ్యత గొప్ప పండితులు నిర్వహించాలిగాని కేవలం గ్రంథాలయ కార్యకర్తలు, కార్యకర్తల మాత్రమే నిర్వహించకూడదు అని యీ పాయత్రంతు ముక్కుడ వెలిరండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో 31 వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభను ప్రారంభిస్తూ శ్రీ ఆర్. ఆర్. దివాకర్ ఉద్ఘాటించారు.

ఆంధ్రసంఘ అధ్యక్షులు శ్రీ బయ్యన శేషయ్యశేష్ఠి స్వాగతం పలికారు. శ్రీ కల్లూరి మల్లికార్జునరావు అధ్యక్షతవహించారు.

శ్రీ దివాకర్ తన ప్రసంగంలో గ్రంథాలయాలలో గ్రంథాలయాధికారులు యితరులు వదవాలని కాంక్షించేవి కాకుండా గ్రంథాలయాలకు వచ్చేవారు తమకు యిష్టమైన గ్రంథాన్ని చదువుకోగల్గే విశాలదృష్టితో గ్రంథాలయాలు నిర్వహించాలి. ఏ వస్తువు కొనకోసమనిద్దాంత ప్రచారానికైనా, మతప్రచారానికైనా పరిమితమైపోయి గ్రంథాలు మాత్రమే వుండకూడదు. మానవుల మనస్సులను, హృదయాలను విశాలంచేసి సర్వస్వీకరణానికు సన్నిహితత్వానికి దోహదం చేయాలి అన్నారు.

శ్రీ దివాకర్ యింకా యిలా అన్నారు: గ్రామ్యవ్యక్తులు, గ్రంథకర్తలు, పత్రికా సంపాదకులైనవారు ప్రతికున్నవారేకాక పోయినవారితోకూడ అనేకమందితో మనం సన్నిహిత సంబంధం పాటించుకోవచ్చు. జీవితంలో ప్రత్యక్షంగా బహుకొద్దిమందితోనే మనం సన్నిహితంగా వుండగలం. ఒకరికంటారు మరోకరంవారికి విజ్ఞానం అందజేయటం ద్వారానే నాగరికత, సంస్కృతి వృద్ధిపొందుతున్నది. ప్రతి విషయం నిజ్ఞాన, సాంకేతిక విషయాలనుబట్టి అందరికీ అర్థమయే సామాన్యభాషలో వ్రాస్తున్నారు. దానికి తోడు అన్వేషణలు ఒక శాస్త్రంగా, కళగా రూపొందింది. అందంగా, ఆకర్షణీయంగా గ్రంథాలు అచ్చుకావాలి. ఇలా అచ్చుయినగ్రంథాలు గ్రంథాలయాలు చేరాలి. అక్కడకు అందరువచ్చి విక్రాంతిగా చదువుకొనే అవకాశాలు వుండాలి. ఏటిన్నిటికితోడు చదువుకొనేవారు ఏమిచదవాలో తెలుసుకొని చదువుకోవాలి. ఉమాదిరిగా గ్రంథాలయం ఒక మహా సహకార సంస్థ. మన జ్ఞానశక్తిని యితరులకు ప్రసరింపజేసే సాధనం గ్రంథాలయం. ఒక సమాచార కేంద్రంకూడ. అందుకనే అక్కడ ఫిలిం ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేయబడుతున్నాయి అన్నారు.

అయితే యిటువంటి పవిత్రమైనగ్రంథాలయాన్ని మనం సక్రమంగా ఉపయోగించుకుంటున్నామా ? అని ప్రశ్నించుకోవాలి. గ్రంథాలను సక్రమంగా రక్షించరు. తీసుకెళ్లిన గ్రంథాలను తిరిగి యివ్వరు. పొమ్మనను చింపుకొంటారు. చూచి వ్రాసుకోటంకూడ కష్టమని కాగితాలకు కాగితాలనే చింపుకుంటున్నాం. యిటువంటి అపచారాలు ఎన్నో చేస్తున్నాం. ఇవన్నీ నాగరికలక్షణాలు కావు, సంస్కృతిప్రతిబింబాలుకావు.

(గ్రంథాలు మానవాళికి ఎంతటి మహోన్నతమైన చేయగల్గినా అదంతా ద్వితీయ శ్రేణికి చెందినదే. ఎక్కువగా చదివేవారిని పుస్తకపురుగు 'బుక్ వరం' అంటాం. జీవితమే మహాగ్రంథం. ఆ అనుభవం గంథాలవల్ల రాదు. ప్రత్యక్షానుభవంవల్ల మనం ఎంతో గ్రహించగల్గుతాం. ఈ ఒక్కటోతప్ప యితర విషయాలలో విజ్ఞానసాధనకు, మంచిని నేర్చుకొని అవలంబించటానికి గ్రంథకర్తన్న మించిన సాధనం మరొకటిలేదు అని ఆయన ముగించారు.

తపాలాశాఖ ఉద్యోగుల మహాసభ

(1వ పేజీ తరువాయి)

టికి వసతి సౌకర్యాలను, వైద్యసౌకర్యాలను కలుగజేయాలి.

తంతి, తపాలాబోర్డు స్థాయిని రైల్వే బోర్డు స్థాయికి పెంచాలి. అప్పుడే సమస్యలు చాలావరకు పరిష్కారమవుతాయి.

డాక్టర్ కె ఎల్. రావు ప్రారంభోపన్యాసం

ఆందోళనద్వారా సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించడం సబబుకాదు, అలాగే పాత్చాత్యులు అవలంబించే పద్ధతులను అనుసరించడంకూడా భావ్యం కాదని, సౌకర్యంగా పరిశీలన జరిపి పరిష్కారానికి కృషి చేయడంతప్ప మరేమీ కేంద్రప్రభుత్వం చేయదలచలేదని కేంద్ర సమాచారమంత్రి డాక్టర్ కె.ఎల్. రావు సభానుభవకు ప్రారంభోపన్యాసంచేస్తూ అన్నారు.

భారతదేశంలో ప్రధాన సమస్య ఖర్చుతగ్గించడం సమస్య. దీనిని పరిష్కరించేప్పుడు ఇతర దేశాలు అనుసరించే విధానాలలో మన విధానాలను సరిపోల్చుకోవద్దు. ఇతరుల విధానాలను గుడ్డిగా అనుకరించటం బానిస బోంతికి దిగ్గాం. స్వతంత్రమైన ఆలోచించి మన సమస్యలను పరిష్కరించుకోవాలి. ఇప్పుడు వాహనాలకి పెరిగిపోతోంది. ఇదివరకు పరిష్కారం కావడానికిముందు ఇలాంటి సమస్యను పరిష్కరించాలి. అంటే ప్రతి భారతీయ పౌరుడు తీవ్రంగా పనిచేయాలి.

"భారతదేశంలో వాక్స్వాతంత్ర్యం ఉంది. ఇక్కడి ప్రభుత్వోద్యోగి ప్రభుత్వాన్ని విమర్శించవచ్చు. ప్రపంచంలోని ఏ ఇతర ప్రభుత్వంకూడా ఇంతటి దోరణిని అంగీకరించదు. మనది బిదదేశమైనా, అమెరికన్లకంటే ఎక్కువ స్వేచ్ఛను కలిగివున్నాము." అని డాక్టర్ రావు వివరించారు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, డాక్టర్ హెచ్.జె. భాభా వగైరా సంతాపాన్ని తెలియజేస్తూ సభవారు రెండు నిముషాలపేపు మౌనం పాటించారు.

విజయవాడ పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్.ఎం.ఎ. ఖుద్దూస్ స్వాగతం పలికారు. విజయవాడను, జిల్లాలోని ముఖ్య ప్రాంతాలను టెలిగ్రాఫ్ సంబంధాలను ఏర్పాటుచేయాలని బకింగ్‌హాంపేట, గాంధీనగరాలలోకూడా రాత్రి పూట తపాలా కార్యాలయములను తెరవాలని ఆయన కోరారు. విజయవాడను 'బి' క్లాసు నగరంగా చేయాలనికూడా ఆయన అభ్యర్థించారు.

కేంద్రప్రభుత్వోద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.ఎన్. మఖనూదన్, కార్యభత్యం విషయమై తీవ్రమైన ఆందోళన జరిపే సంగతిని గురించి ఆలోచించాల్సిన్నారు. ఢిల్లీ వినిమయదారుల సహకార సంఘానికి ప్రభుత్వం 50 లక్షల రూపాయల సహాయం చేసినా అక్కడి వస్తువుల ధరలు బయటి ధరలకంటే ఎక్కువగా ఉంటాయని, అందువల్ల సబ్సిడీ పద్ధతి లాభంలేదని ఆయన చెప్పారు.

తంతి, తపాలాబోర్డు సభ్యుడు శ్రీ బి. పి. మాథె మాట్లాడుతూ, ఆందోళన జరపడం వల్ల క్వార్టర్‌రావని, జాగ్రత్తగా ఆలోచించి వ్యవహరించడంవల్ల పనులు అవుతాయని, సిబ్బంది అంటే ప్రజలలో సద్భావం కలగాలని హితవు చెప్పారు.

అఖిలభారత తపాలాసిబ్బంది ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. జ్ఞానయ్య మాట్లాడుతూ ఆంధ్రసర్కిల్‌లో పరిపాలనాస్వయపాలాలు గత రెండేళ్ళుగా పెద్దపనిగ్య అయి కూర్చున్నదని, కొత్త పి. ఎం. జి. వచ్చినతర్వాత పరిస్థితి కొంత మెరుగుపడినా సిబ్బంది -- అధికారుల సంబంధాల విషయంలో ఇంకా కుళ్ళుపున్నదని అన్నారు. సిబ్బంది — అధికారుల సంబంధాలను మెరుగుపరచడానికి తంతితపాలాబోర్డు ప్రభుత్వం కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

(శీయుతులు సిహ్నా, అదినారాయణ (తపాలా శాఖ సిబ్బంది సంఘం ఉప కార్యదర్శి) పి.ఎస్. ఆర్. ఆంజనేయులు (అజ్ఞాన సంఘం ఉపాధ్యక్షులు) తంతి, తపాలాబోర్డు సభ్యులు శ్రీయుతులు జె.సి. కుంద్రా, ఎ.పి. జైన్ వగైరాలుకూడా మాట్లాడారు.

ఆంధ్ర సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ (శీ ప్రసాదరావు సిబ్బంది సమస్యల పరిశీలనకు తాయత్కాలికంగా (పరుత్పంచగలమన్నారు.

భాషా రాష్ట్రోద్యమం

(1వ పేజీ తరువాయి)

వేళలో (తమవి కార్యక్రమం రూపొందిస్తారు. ఆ కార్యక్రమం ముఖ్యంగా దేశంలో చైతన్యం (ప్రజలలో స్వాతంత్ర్య ఉద్యమానికి పరిణామగేరులను సంసిద్ధం చేసింది. భాషా రాష్ట్రోద్యమానికి నాయకత్వం వహించింది, (పారంభించింది ఆంధ్రులే. సాధించే మార్గం చూపింది కూడా ఆంధ్రులే. 1918 లో ఆంధ్ర కాంగ్రెసుసంఘం ఏర్పడింది. తరువాత కర్ణాటక కాంగ్రెసు సంఘం ఏర్పడింది. అయితే యీ రోజుల్లో భాషా రాష్ట్రాల ఏర్పాటుకు ఎన్ని ఏటంకులు ఎన్నాళ్ళాసం వస్తాడో చెప్తున్నారు. కాని అది పరి కాదు. భారతదేశంవంటి విశాలమైన దేశంలో విద్య, పరిపాలన (పాంతీయ భాషల్లో జరగాలనటం సబబైనదే. అది (ప్రజాస్వామ్య లక్షణం కూడా. అయితే అది జాతీయతకు అడ్డం వస్తే సంకుచితత్వం మాత్రం కాదు. కాకూడదు. మనం అందరం ఏ (పాంతంవారైనా ముందుగా భారతీయులం; తరువాతనే ఆంధ్రులం, కర్ణాటకులం. మన సంస్కృతి అంతా ఒక్కటే. ఏ (పాంతంవారమైనా అనాదిగా వున్న మన నాగరికతలోనుంచి ఉద్భవించిన సంస్కృతి అది. అందువల్లనే యిప్పటికీ అది చెక్కుచెదరలేదు." అన్నారు. ఇంకా శ్రీ దివాకర్ యిలా అన్నారు:

"ఆంధ్రులు ఉద్దేశకులు అంటారు. అంటే జాతీయ సమరంలో ఆంధ్రులు (పదర్శించిన త్యాగం మరి యితర రాష్ట్రప్రజలకు తీసిపోంది. పన్నుల నిరాకరణ ఉద్యమంలో ఆంధ్రులు చూపిన అపూర్వ సాహసం నిరుపమానమైనది." అన్నారు. తరువాత (శ్రీ దివాకర్ గాంధీజీ (పవచించికి (పవచించిన మార్గం అనేక దేశాల (పజలు ఆసక్తితో అవగాహన చేసుకుంటున్నారని, మానవజాతి శాంతితో సమరస భావంతో జీవించగలదా అని ఆందోళన చెందుతున్న మానవులకు ఆయన ఒక మహాజ్యోతిగా (పకాశిస్తూ మన హృదయాలలో శాశ్వతంగా సజీవంగా నిలిచివున్నారన్నారు.

ఉపాధ్యక్షులు (శీ దళవాయి సుబ్బరామయ్య వందన సమర్పణ చేశారు.

—:o:—

మైసూరులో మరో ఇద్దరు మంత్రులు రాజీనామా సంసిద్ధత

శ్రీమతి దాసప్ప వెలడి

బెంగుళూరు, ఫిబ్రవరి 6: మైసూరు రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని పటిష్టం చేయాలని తమిళనాడు ఆబకారీశాఖమంత్రి శ్రీ బి. రాచయ్య, సాంఘిక సంక్షేమశాఖ ఉపమంత్రి శ్రీ కె. (పభాకర్ కూడా రాజీనామా చేయాలని నిశ్చయించుకొన్నారని కాని వారిని తాము నివారించామని సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి యశోధర దాసప్ప నిన్న మైసూరు శాసనసభలో చెప్పారు.

తాము తీసికొన్న చర్యలో రాజకీయాలు లేవని, గాంధిజీ బోధనలను అమలు చేయడంలో ఎలాంటి చిక్కులనుగూడ ఎదుర్కోవాలని తాము [illegible] అన్నారు.

కైరో, ఫిబ్రవరి 6: ఈజిప్టులో జరిగే ఆఫ్రికా-ఆసియా దేశాధినాయకులతో ఆర్థిక, సాంస్కృతిక సమస్యలకు (ప్రాధాన్యం ఇవ్వాలని సిరియా అధ్యక్షుడు నాసర్, ఇండోనేషియా (ప్రభుత్వ (ప్రత్యేక రాయబారి కవాషిదా ఉద్ఘాటించారని తెలుస్తున్నది.

భోపాల్‌లో బట్టలమిల్లు మూసివేత

భోపాల్, ఫిబ్రవరి 6: న్యూభోపాల్ టెక్స్‌టైల్స్ అనే పవిత్రోత్పత్తి సంస్థను 'ఆర్థిక సంక్షోభం' కారణంగా రేపు 15 వ తేదీనుంచి మూసివేస్తున్నట్లు ఫ్యాక్టరీ నోటీసు వెలువడింది. ఈ ఫ్యాక్టరీని పరిశీలించి కంట్రోలర్‌ను నియమించే ఉద్దేశం (ప్రభుత్వానికి ఉన్నట్లు తెలిసింది.

ఈ ఫ్యాక్టరీలో రెండువేలమంది పని చేస్తున్నారు.

అతివాదులపట్ల వైఖరి మార్చుకు మితవాద కమ్యూనిస్టుల సిద్ధం

పార్టీ 40 వ వార్షికోత్సవ సభలో చంద్ర రాజేశ్వరరావు ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: సడ్డంతి పబ్బాలను తాత్కాలికంగా మర్చిపోయి తాము నిర్వహిస్తున్న (ప్రజా ఉద్యమములలో పాలుపంచుకొనవని మితవాద కమ్యూనిస్టుపార్టీ అతివాద కమ్యూనిస్టుపార్టీని నేడు అభ్యర్థించింది.

భారత కమ్యూనిస్టుపార్టీ 40వ వార్షికోత్సవం సందర్భంలో మితవాద కమ్యూనిస్టుపార్టీ (ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు ఈ అభ్యర్థనను వంపారు.

(ప్రస్తుతం రెండు పార్టీలు సంలీనం అయ్యే (ప్రశ్న లేనేలేదు అయిన స్పష్టీకరించారు. పీ (ప్రజా ఉద్యమం జరిగినా కమ్యూనిస్టుపార్టీలో పిరికలు నలుగుపోతుంటాయనే విషయం తమ అనుభవంలో తాము తెలుసుకొన్నామని ఆయన (ప్రకటించారు.

భారతదేశంలోని రెండు కమ్యూనిస్టు వర్గాలు సంలీనం అవ్వాలని పోలిటిబ్యూరో కమ్యూనిస్టు నాయకుడు సుందరయ్య లేఖలు పంపించినట్లు తమకు తెలియదని, శ్రీ రాజేశ్వరరావుగారన్నారు. ఈ సందర్భంలో జారీచేయబడిన లేఖ విషయంలో సంజాయిషీ ఇవ్వవలసిందిగా శ్రీ సుందరయ్యను అడుగుతామన్నారు.

స్టాలిన్ మరణానంతరము అంతర్జాతీయ కమ్యూనిస్టు రంగంలో ఏ ఒక్కరూ ఆధిపత్యం జారీచేసే దశదాటి పోయిందని, పోలండు, హంగేరీలలో జరిగిన పార్టీ కార్యకర్తల ఇష్టంలో (ప్రదర్శిస్తూ శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీలు రెండూ సమైక్యం కావాలని కోరుతూ శ్రీ సుజీత్ పంపిన సందేశాన్ని ఈ సమావేశములో చదివారు.

శాంతికాముకులందరూ తాష్కెంట్ (ప్రకటనను సమర్థించాలని కోరుతూ ఈ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

చివరికి రెండు కమ్యూనిస్టుపార్టీలు ఏకార్థ తప్పదని, శ్రీ రాజేశ్వరరావు తమ (ప్రసంగంలో అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో చైనీయుల పాత్ర గురించి దేశంలోని అతివాద నాయకులు పునరాలోచించుకొంటున్న సూచనలు కనిపిస్తున్నాయి. అతివాదులు దేశద్రోహులని మితవాద పక్షం ఎన్నడూ అనలేదు. అయితే వారి వైఖరి తప్పుడు అభిమాన్యతమే తాము అన్నామని శ్రీ రాజేశ్వరరావు వివరించారు.

అతివాదుల వైఖరిలో పురరాలోచన కనబడితే మితవాదులు ఈ విషయం గురించి పరిశీలన జరుపగలరని శ్రీ రాజేశ్వరరావు అన్నారు. అయితే (పాథమిక విధానంలో మాటలు ఎట్టి మార్పు ఉండదు అని ఆయన పేర్కొన్నారు.

రష్యా సందేశం

భారతదేశంలో కమ్యూనిస్టు కార్యకలాపాలు విజయం కావాలంటే రెండు పార్టీలు కలసి సంయుక్తంగా కార్యాలయాలు, సమావేశాలలో కమ్యూనిస్టుపార్టీలు సంయోగంలో పాల్గొన్నాయి. భారత కమ్యూనిస్టుపార్టీ 40వ వార్షికోత్సవం సందర్భంగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం ఈ సందేశం పంపింది.

చెకోస్లోవేకియా, తూర్పుజర్మనీ సందేశాలు

భారత కమ్యూనిస్టుపార్టీలో రెండువర్గాల కలుగుకు మితవాద కమ్యూనిస్టుపార్టీ చేస్తున్న కృషి విజయవంతం కావాలని కోరుతూ చెకోస్లోవేకియా, తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీలు సందేశాలు పంపాయి.

రష్యా, చైనా సిద్ధాంత వివాదంలో తటస్థ వైఖరి అవలంబిస్తున్నారుమనియు కమ్యూనిస్టుపార్టీ ఒక సందేశం పంపుతూ భారత కమ్యూనిస్టు ఉద్యమం విజయవంతం కావాలని కోరింది.

ఆర్థిక స్వాతంత్ర్య లక్ష్య సాధనకై భారత కృషి

ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటన

తీన్‌సుకియా, ఫిబ్రవరి 6: భారతదేశపు చిరకాలపు లక్ష్యమైన ఆర్థికస్వాతంత్ర్యం స్వయంపోషకత్వాలను సాధించుకొనడానికి ప్రస్తుతం విశేషంగా జరుగుతున్నదని ప్రధాని ఇందిరాగాంధి అన్నారు.

పారిశ్రామిక ఉత్పత్తులు, వ్యవసాయోత్పత్తులపైనే ఆర్థికస్వాతంత్ర్యం ఆధారపడివున్నదని నిన్నరాత్రి బిహార్‌లో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో (ప్రసంగిస్తూ ప్రధాని అన్నారు.

(ప్రజలు కృతనిశ్చయులయితేనూ, సమైక్యతతోనూ, (క్రమశిక్షణతోనూ, పనిచేయగలిగితే శాంతిని కాపాడి అభివృద్ధి సాధించగలరని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

ఇటీవలి పోరాటంలో (ప్రజలు కనబర్చిన ధైర్యం, నమ్మకభావం (ప్రశంసనీయం. భారతదేశం శాంతికి కట్టుబడివున్నప్పటికీ ఆత్మరక్షణ యానికి ఎన్నడూ తలవంచబోదు అని ఆమె స్పష్టం చేశారు.

ఈ మహాసభలో పాల్గొన్న లక్షమంది (ప్రజానీకం శ్రీమతిగాంధికి (బ్రహ్మాండమైన స్వాగతం యిచ్చారు.

ఈ మహాసభలో అస్సాం గవర్నర్ దువ్వూరి సుబ్బారావు, కేంద్ర బలవిద్యుత్శక్తిశాఖామంత్రి ఫక్రుద్దీన్ అహ్మద్, అస్సాం ముఖ్యమంత్రి చాలిహా, నాగాభూమి ముఖ్యమంత్రి షిలూ ఎవోకూడా పాల్గొన్నారు.

—:o:—

అజ్ఞాత నాగ నాయకులతో త్వరలో ప్రధాని సమావేశం

గౌహతి, ఫిబ్రవరి 6: అజ్ఞాత నాగనాయకుల (ప్రతినిధివర్గాన్ని తాను త్వరలో కలుసుకొనగలనని (ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ చెప్పారు.

శ్రీమతి గాంధి ఢిల్లీ వెళ్లడానికిముందు బోర్డర్ విమానాశ్రయంలో (పత్రికలవారితో మాట్లాడుతూ, ఈ (ప్రతినిధి వర్గాన్ని కలుసుకునేందుకు లేదీ దాదాపు నిర్ణయించబడిందని, తాను ఢిల్లీ వెళ్లిన అనంతరము ఇది ధృవపడుతుందని ఆమె తెలిపారు.

బుధవారం ఫిబ్రవరి 14వ పార్లమెంటు సమావేశం (ప్రారంభమైనవెంటనే ఈశాన్యసమావేశం జరగవచ్చని, అజ్ఞాత నాగనాయకులు తమను కలుసుకునేందుకు ఆతురతచెందుతున్నారనీ, తానుకూడా అదే విధంగా ఉన్నానని ఆమె తెలియజేసింది.

తాను నాగభూమి సమస్యను గురించి అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహాతో చర్చించినట్లు ఆమె తెలిపారు.

దాష్టైయ్ ప్రకటనకు వ్యతిరేకత తగదు

కేంద్ర ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: దేశంలో కన్నడ్కాలు తాష్కెంట్ (ప్రకటనపై నిరసన (ప్రకటించటం ఏకాలంగా కైస్థులకు ఉపమంత్రి శాంగాదే అన్నారు. తాష్కెంట్ (ప్రకటన భారత—పాకిస్తాన్ దేశాలు రెండూ ఎంతో మేలు చేసిందని, ఉర్దూ (పసంగాలు, కన్నడ, మరుగుజ్జులు, అలాగే ఏ ఉద్దేశ్యంతో (ప్రసంగిస్తూ ఆయన పేర్కొన్నారు.

తీన్‌సుకియా సంఘటనపై ప్రధాని విచారం

తీన్‌సుకియా, ఫిబ్రవరి 6: గత అర్ధరాత్రి సమయంలో తాము (ప్రయాణిస్తున్న బస్సు ఉరుకు వెడుగా (తోక్కేరాలు సమీపించి [illegible] 12 మంది రక్షకులు [illegible] అమిలాగాంధి (ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

మరి ఉదయం కుటుంబాలు ఎదుటనే [illegible] ఒక సందర్భంగా [illegible] తమ తాత్కాలికంగా తమ పర్యటనను రద్దుచేసుకుని తిరిగి వెళ్లారు. అస్సాం (ప్రభుత్వం యీ కుటుంబాలకు తగిన సహాయం చేయగలదని తాము నమ్ముతున్నట్లు, ఆమె అన్నారు.

రిటైరైన అధ్యాపకులకు యు. జి. సి. గ్రాంట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: రిటైరైన అధ్యాపకులు పరిశోధన ఉద్యోగాలలో పనిచేస్తూ 31 మంది విద్యార్థులకు వివాహాల సంబంధం ఏర్పరచింది. వారికి సంవత్సరానికి 6 నెలల పాటు గౌరవ భృతి ఇస్తారు.

MESSAGERIES MARITIMES

(ప్రతినెల సరాసరి వేగముగా పెద్దగల నౌకలు

మధ్యధరా సముద్రతీర మరియు, ఖండాంతర దేశములకు

పోర్ట్ సెయిడ్ లటకియ - ఇస్మాయిల్ జిద్దా మార్సెలిస్ కానబ్లాంకా-హవర్-డన్‌కిర్క్ - (మరియు తూర్పు & పశ్చిమ ఆఫ్రికా దేశములు - సబ్బ మొదలు దేశములకు ట్రాన్ షిప్‌మెంటు వేగంగా జరిగేట్లు) నడుపబడును.

M/V. MATHJRA మద్రాస్ 9 ఫిబ్రవరి. కొచ్చిన్ 21 ఫిబ్రవరి.

మరియు

కాకినాడ-విశాఖపట్నం పాండిచ్చేరి-కాలికట్ నుండియు బయలుదేరును.

ఆస్ట్రేలియా & ఫసిఫిక్

ఫ్రీమాన్‌టిల్ - అడిలైడ్ - మెల్‌బోర్న్ - సిడ్నీ

M. V. VENTOJX కొచ్చిన్ 17 ఫిబ్రవరి

(ప్రయాణికుల నౌకలు ఐరోపా, సింగపూరు, హాంకాంగ్ మరియు టోక్యోలకు గలవు.

ఫాస్ట్ టిఅర్స్ పర్ - కుడిస్ట్ రైట్సు

ఐరోపాకు M/V. LAOS బాంబే 16 ఫిబ్రవరి

తూర్పుదేశాలకు M/V. VIETNAM బాంబే 14 ,,

మరియు దక్షిణ అమెరికా, యు. ఎస్. ఏ లకు నౌకలు గలవు.

వివరములకు ఏజెంట్లను సంప్రదించండి.

C. J. REVEL

నార్త్ బీచ్ రోడ్-మద్రాస్ ఫోన్ 23150; తంతి-"Messagerie" | కాలివిస్ట్-కొచ్చిన్ ఫోన్:24007; తంతి-"Revel"

(ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కేరళలో ఆహారపరిస్థితి బాగా దేశానికి లియ్యం వాడమని తన బియ్యం రేషనును వదలుకుంటూ చేసిన శరీరంపై ఈనాడు 3వ రోజున సంతకంచేశారు.

పాక్ - పోలెండు వాణిజ్యం అభివృద్ధి

పచ్చేవారం (ప్రతినిధివర్గం ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6.

భారత దేశంతో కొత్తి ఒప్పందం చేసికొనే విషయాన్ని చర్చించేందుకు పోలెండ్ నుండి ఒకఉన్నతాధికార వాణిజ్య బృందం వచ్చే వారంలో ఇక్కడికి వస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తోంది.

భారత దేశం ఇప్పుడు చేసే మామూలు సరకుల ఎగుమతులను అభివృద్ధి చేయడంతోపాటు అధికంగా ఇంజనీరింగ్ పరికరాలను పోలెండ్‌కు అమ్మాలని భావిస్తోంది.

పోలండ్‌లోని వివిధ వాణిజ్య సంస్థల ఉద్యోగులు, ఆర్థిక శాఖ అధికారులు ఈ (ప్రతినిధి వర్గంలో ఉంటారు. భారత దేశంతో అత్యంత సన్నిహిత వాణిజ్య సంబంధాలను నెలకొల్పడమే వీరి (ప్రధానోద్దేశం.

చతుర్థ (ప్రణాళికలోని పథకాలకు అధిక ఆర్థిక సహాయాన్ని గురించి కూడా పోలెండ్ అధికారులు చర్చించవచ్చునని తెలుస్తోంది.

ప్రణాళికను వివరంగా రూపొందించడం పూర్తి కాలేదు కాని 1967 తర్వాత తీసికొనే కొన్ని పథకాలను గురించి కొంత కాలంగా పరిశీలన జరుగుతోంది. వీటిని గూర్చి పోలెండ్ బృందంతో చర్చలు జరుగుతాయి.

భారతీయ నిపుణులకు శిక్షణ యిచ్చే విషయంలో అధిక సహాయం చేయడానికి పోలెండ్ సుముఖంగా ఉన్నట్లు భావించబడుతోంది.

భారత-పోలండ్ మధ్య నౌకాయాన ఒప్పందం

భారతదేశంతో (కిందటి నెల 28వ తేదీన నౌకాయాన ఒప్పందం చేసికొన్న పోలెండ్ (ప్రభుత్వ (పతినిధి వర్గం నేడు ఢిల్లీ నుంచి విమానంలో పోలెండ్‌కు బయలుదేరి వెళ్లారు.

పోలెండ్ వీడుగా వెళ్లే సరకు రవాణా సర్వీసు అను గురించి ఆ దేశ (ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, నీరు తిరిగి యీ నెల 8వ తేదీకి బొంబాయి చేరుకొంటారు. సరుగ్గా ఈ బృందం స్వదేశానికి బయలుదేరుతుంది.

ఈ బృందం నాయకుడు (శీ హెచ్. బుర్గ, శీ బి. ఫేస్కో యిద్దరూ (ప్రభుత్వ నౌకాసంస్థ మెనేజింగ్ డైరక్టర్ శ్రీ గోవింద్ హెచ్. పటేల్‌తో మాట్లాడారు.

—:o:—

ప్రధాని ఢిల్లీకి రాక

గౌహతి, ఫిబ్రవరి 6: షిల్లాంగ్‌లో రెండు రోజులు పర్యటన అనంతరం (ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి సాయంత్రం ఢిల్లీ తిరిగి వచ్చారు.

గాంధి పర్వత మహాక్షేత్రం

(1వ పేజీ తరువాయి)

యితరులమీద బలవంతంగా రుద్దకుండా, మన సత్యాగ్రహం కష్టపడి త్యాగం సహనాన్ని వాడి యితరులకు కష్టం కలగనీయకుండా మనమే కష్టపడటం. దీనికి ఎవ్వరూ కాదనరు. ఈ రెండింటిని కలిపి సత్యాగ్రహం అని బాపూ ఆయుధాన్ని మానవజాతికి మహాత్ముడు ప్రసాదించాడు. ఆ ఆయుధంతో సర్వోదయం సాధించాలి. అది ఆయన లక్ష్యం. మన ఒక్కదేశం సుఖశాంతులతోవుంటే చాలదు. మనప్రక్కదేశాలు, (ప్రపంచంలోని అన్ని దేశాలుకూడ సుఖశాంతులతో వుండాలి. అభివృద్ధిచెందిన అమెరికాలాంటి దేశాలు అభివృద్ధిచెందని భారతదేశంవంటి దేశానికి ఆర్థికసహాయం చేయటంలోని అంతరార్థం అభివృద్ధికాని దేశాలలో దారిద్ర్యంలోనుండి జనించే కమ్యూనిజాన్ని నిరోధించటమే.

సర్వోదయం దేశానికి జాతికేకాక వ్యక్తిగతంగూడ సాధించాలి. వ్యక్తిలోనిబలిష్ఠమైన సమస్త శక్తులు సంపూర్ణంగా వికసించటానికి పూర్తి అవకాశం వుండాలి. ఈ లక్ష్యాలు కలిగి ఆయన కలలుకన్న రామరాజ్యం అన్నారు. శ్రీ దివాకర్.

మనకు నాగరికతపెర్గుతూండగా, మనలో మనకనబడివున్నాయని, స్త్రీలకు అవకాశం యివ్వాలని అమెరికాలో యిద్దరిలో బలగిన (ప్రచారాన్ని (ప్రస్తావిస్తూ అసలే కతాబ్దాలుగా నల్లజాలుకు పోటింగుహక్కు నిరాకరించి, యిప్పుడేమో ఆ హక్కు (ప్రసాదిస్తున్నారని, అయినంతమాత్రం మనదేశంలో లేనుండా అన్ని రాష్ట్రాలవారు, జాతులవారు, సంతులవారు సమాన హక్కులు పొందగల్గారు. స్త్రీలు (ప్రధానమంత్రులుగాకూడ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంత అభివృద్ధి నాగరికతగల అమెరికాలో ఒక్క స్త్రీ అయినా అధ్యక్షపదవి అలంకరించిందా ? అని సవాలు చేశారు.

శ్రీ కోటాటి నారాయణరావు వందన సమర్పణ చేశారు.

రెండేళ్ళలో దేశంలో ట్రంక్ డయలింగ్ వసతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: రెండేళ్లలోగా దేశమంతటా టెలిఫోన్ చందా దారులకు (ట్రంకు డయలింగ్ సౌకర్యాలు కల్పించబడతాయి.

తంతి, తపాలా మంత్రి అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. జైన్ నిన్న ఇక్కడ ఢిల్లీ—పోరట్ చందా దారుల (ట్రంకు డయలింగ్ పద్ధతిప్రారంభోత్సవం చేస్తూ ఈ సౌకర్యాన్ని కలుగజేయడంవల్ల టెలిఫోన్‌లోని మధురనుంచి గంటకు తిరువేంద్రపురం వెళ్లగల టెలిఫోన్ చందా దారులు కాశ్మీర్‌లో లేదా అసోమ్‌లోనున్న వ్యక్తులతో నేరుగా మాట్లాడుకున్నారు.

న్యూఢిల్లీ, కలకత్తా, బొంబాయి, కలకత్తా లోకల్పంలో (ట్రంకు ఆటోమాటిక్ పద్ధతిని నెలకొల్పడానికి తమ శాఖ కృషి చేస్తుందని అయిన చెప్పారు. ఈ పని నిర్ణీత వ్యవధి ద్వితీయార్థం నాటికి పూర్తి కాగలదన్నారు.

వాటి తర్వాత పలు (ప్రాంతాలలో ఆటోమాటిక్ ఎక్స్ఛేంజీలు నెలకొల్పడం జరుగుతుందని అయిన తెలిపారు.

టివియస్ వారిచే అమ్మబడతాయి

-ఇవి దీర్ఘకాల పరీక్ష చేయబడిన ఆటో విడిభాగాలు

ప్రత్యక్షంగా ఉపయోగంలో విడువగలవని నిరూపించి బలిక ప

శ్రీశైలంలో:

కుంభాభిషేకం స్వర్ణకలశ ప్రతిష్ఠ

శృంగేరి జగద్గురువుల ఆధ్వర్యం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

శ్రీశైలం, ఫిబ్రవరి 4: శ్రీశైలక్షేత్రంలో జగద్గురు శ్రీ శృంగేరి స్వాములవారి ఆధ్వర్యాన మహారోచితమైన ప్రారంభమయిన 5 రోజుల జరిగిన మహా కుంభాభిషేకోత్సవములు, స్వామివారికి, అమ్మవారికి వైభవంగా పూర్తి అయినవి. బుధవారంనాడు, జరిగిన మహా కుంభాభిషేక ఉత్సవానికి వేలాది భక్తులు విచ్చేసినారు. శ్రీశైల దేవరాయ గోపురంపై పంచ స్వర్ణ కలశ ప్రతిష్ఠలు జరిగినవి. హోలుకేళ్లు, పుష్పమల్లికార్జున, పంచలింగ, మహాజ్యోతి, వీరభద్ర, ఉమామహేశ్వర ఆలయాలలో సంప్రోక్షణలు, పునఃప్రతిష్ఠలు జరిగినవి. వందలమంది ఋత్విక్కులు, ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. జగద్గురు శ్రీ శృంగేరి స్వాములవారు, ఆదిశంకరులు తమ్ముడుగా పేర్కొనే పంచదారల వంశజులు వెళ్లి గురుపూజ చేశారు. శ్రీ శృంగేరీస్వాములవారు శ్రీ భువనాంబాదేవి పాదపద్మములవద్ద జరిగిన పథకాలో సంగమేశ్వరాలయంలో ఒకటైన శ్రీశైలం భారతదేశంలో అత్యంత దేవాలయంగా వర్ధిల్లాలని ఇక్కడనుంచి బయలుదేరి జ్యోతి ఆంధ్ర దేశానికి అంతా వెలుగునిచ్చే పథ్య శేషయ్యగారం కాగలదని, అన్నారు. పవిత్రమైన జరుగుతున్న జీర్ణోద్ధరణ కార్యక్రమం సజావుగా కొనసాగుతున్నదని, ఈ దేవాలయం పవిత్రతగా అర్చనాదికములు జరిపితే ప్రాకార నిర్మాణంలో విఘ్నములు కలగక ప్రణాళికయిన్ను మనుకూలగలదని, అన్నారు.

దేవాలయములు సకల కళా సమన్వితమైన ఆరాధనా మందిరాలుగా, భారతదేశంలో వర్ధిల్లుతూ వచ్చినవని, దేవాలయములలో దేవతారాధనలు నిత్యమంగా నిర్వహిస్తే ప్రజలకు శ్రేయస్సు కలుగుతుందని, ఆంధ్ర ప్రదేశ్ పవిత్రత్వము, చూపుతున్న శ్రద్ధ క్లాఘనీయమని అన్నారు.

దేవాదాయ శాఖామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు, జగద్గురువుల చేత ప్రారంభమైన జీర్ణోద్ధరణ కార్యక్రమము వల్ల కలకాలమునకో ఒక ప్రధాన ఘట్టానికి వచ్చినదని, ప్రభుత్వము, ప్రజలు, ధర్మకర్తలు, అర్చకులు, దేవాలయాల పెద్దలను సక్రమంగా వినియోగపరుస్తూ ఉట్లు పనికారించి భారతీయ సంస్కృతిని, రక్షించుకోవాలని, స్వాములవారి ఆంధ్రదేశ పర్యటన జయప్రదం కావాలని కోరారు. దేవాలయ ధర్మకర్తల సంఘ అధ్యక్షులు శ్రీ పైడి లక్ష్మయ్య, శ్రీ కృష్ణ దేవరాయ గోపురంపై పర్వణ ఇక్కడ ప్రతిష్ఠలో శ్రీశైల క్షేత్రం చరిత్రలో స్వర్ణయుగం ప్రారంభమైనదన్నారు.

శ్రీ కుర్తాళం పీఠాధిపతులు తిరిక్రమరామ పంచభారతీస్వాములవారు, జగద్గురువులు అధ్యక్షత వహించి ధర్మాధికారి ఎం. ఎస్. సుబ్బారావు, శ్రీ పైడి లక్ష్మయ్య, శ్రీ ఆలమూరు రామానాథశాస్త్రి, శ్రీ పీ. రామయ్య, శ్రీ తంగిరాల సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ వేదల రామానుజశాస్త్రి, శ్రీ పన్యాసయ్యగారలకు శాలువలు, పట్టువస్త్రాలు స్వాములవారు ఇచ్చారు. శ్రీ ప్రభురాలకు పట్టుపీఠం, వెండివొత్తెలను, శ్రీ మల్లికార్జున స్వామికి పట్టువస్త్రాలను సమర్పించారు. స్వాములవారు నిన్న దేవస్థాన గ్రంథాలయాన్ని ప్రారంభించారు.

బుధవారమునాడు శ్రీ జగద్గురువులు శ్రేణిలో భృంగేరీపీఠం శాఖకు దేవాదాయ శాఖ మంత్రిచేత శంకుస్థాపన చేయించారు. మంగళవాద్యమునాడు, స్వాములవారు పాతాళ గంగకు వెళ్లి, ప్రాజెక్టు నిర్మాణాన్ని చూచారు. చీఫ్ ఇంజనీర్, శ్రీ ఎం.ఎ. రహమాన్, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ రాజారావుగారలు స్వాగతం ఇచ్చారు. ప్రాజెక్టు నిర్మాణం జయప్రదంగా జరగాలని ఆశీర్వదించగోరారు. స్వాములవారు ఆశీర్వదించారు. దేవస్థానంవారు బుత్విక్కులందరికీ, సంగీత విద్వాంసులకు, పారితోషికములు సత్కారం జరిపారు. శ్రీ శృంగేరిస్వాములవారు నిన్న త్రిపురాంతకం వెళ్లి త్రిపురాంతకేశ్వరుని, శ్రీ త్రిపురసుందరీదేవిని ఆరాధించారు. తరువు సత్కరించిన ప్రజలకు, తీర్థ ప్రసాదికము లిచ్చి త్రిపురములు అను కామక్రోధాదికములను జయించి తత్వరునిలో ఐక్యం అయిపోవాలని, శాస్త్రోద్ధరణకు అంతా కృషిచేయాలని ఉద్బోధించారు.

స్వాములవారు నిన్న పిడుగుండ, పరసరావుపేట మీదుగుని, గుంటూరు వెళ్లారు.

శంకరులు తమ్ముచేసినట్లే యాత్రికుల సౌకర్యార్థం, సోపానములను, చక్కని ధ్యాన మందిరాలను నిర్మిస్తామని, 'ఆంధ్రపత్రిక'ద్వారా భక్తులు సమర్పించిన నిధితో శివాజీ గోపురం దగ్గర శంకరుల పేరిట, ప్రార్థనా మందిరాన్ని నిర్మిస్తామని దేవాదాయశాఖ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు తెలియజేశారు.

—:o:—

అర్నీ, ఫిబ్రవరి 5— అనుమతి లేకుండ పోలీసులు, మొన్న బనారస్ విశ్వవిద్యాలయం ఆవరణలోపలి, గేట్లు, బద్దలు కొట్టి ప్రవేశించారని, విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు పేర్కొన్న [illegible] ప్రకటనవల్ల పరిస్థితి ఉద్రేకపడింది. కాంగ్రెస్ అధ్యక్షులు పారి [illegible] ప్రకటనలో విద్య ఒక ప్రకటనలో స్పష్టంగా వ్రాశారు.

'జిగురు'తో శస్త్రచికిత్స

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: మానవ శరీరంలోని జీవదార్థ ధాతువులను అత్యద్భుతంగా అతికించగల "జిగురు" నొకదానిని న్యూయార్క్ వైద్య శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనివల్ల మృత్యువైన పూపిరితిత్తులు, మూత్రపిండములు యొక్క శస్త్రచికిత్సలతో 'గాడీ' 'రాం' వాడి కుట్టు వేయుటక్కరలేదు. ఈ జిగురును వాడి జీవధాతువులను సమాంతరంగా అతికి వేయుచున్నారు. దీనికి పేరు "సియానోక్రిన్". ఈ జిగురు సహాయంతో కుట్టు అత్యవసరమైనచో కనీసం ఏ భాగాన్నయినా చికిత్సయను 'టంకం' వేసి తిరిగి అతుకు వేయుచుండ్రారహస్యాన్ని వైద్యులు చేశారట!

విశ్వవిద్యాలయాల సవరణ చట్టం అమలుకు చర్యలు

ఆంధ్ర యూనివర్శిటీకి గవర్నర్ ఆదేశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 5—1966 ఆంధ్ర విశ్వవిద్యాలయ చట్టం (సవరణ) యాక్ట్ (1) లోని సబ్ సెక్షన్ (2) కింద దాఖలు పరచిన అధికారాలను వినియోగించుకొని ఈ చట్టాన్ని 1966 ఫిబ్రవరి రెండవ తేదీ నుంచి అమలు జరపినని ఆంధ్ర విశ్వవిద్యాలయం అధికారులను యూనివర్శిటీ ఛాన్సలర్, గవర్నరు ఒక ఆదేశం పంపారు.

ప్రతి సభ్యుని పదవి కాల పరిమితి ముగిసే లేదిని సూచిస్తూ, విశ్వవిద్యాలయానికి చెందిన వివిధ అధికారుల స్థానాలకు జాబితా పంపాలని కూడా ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖాధికారులు కోరారు.

ఆంధ్ర, వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల చట్టాలను ఇటీవల సవరించాలని ప్రస్తుతం గవర్నర్ చేసిన ప్రకటన ఈ మూడు విశ్వవిద్యాలయాలకు కూడావర్తిస్తుంది. అయితే వైస్-ఛాన్సలర్, రిజిస్ట్రార్, ఇతర పరీక్ష అధికారుల నియామకం విషయంలో ఏమీ చర్యలు తీసుకోవాలన్న విషయమై ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఉత్తర్వులు రాలేదు. ప్రస్తుతం ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అంతర విశ్వవిద్యాలయ బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు మైసూరు వెళ్లారు. (స్వ.వి.)

—:o:—

గుడివాడలో వివేకానంద జయంతి

శ్రీ వివేకానందుని జయంతి స్థానిక హామిమోహిత కాలేజి వివేకానంద భవనంలో శ్రీ స్వామి ప్రణవానందస్వామి అధ్యక్షతను ఘనంగా జరిగింది. మధుర కవి శ్రీ కాకాని నరసింహారావు ప్రార్థనాపఠనం శ్రీయుతులు కె. కామేశ్వరరావు, డా. యం. కుటుంబరావు, డా. టి. కామేశ్వరరావు డా.కె. సీతారామయ్య, యం. కోటయ్య, కె. నరసింహారావుగార్లు శ్రీ వివేకానందుని జీవన విశేషములను గూర్చి, అతని దేశభక్తి, భగవత్ భక్తిని గూర్చి ఉపన్యసించారు. శ్రీ కె. నరసింహారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

త్యాగరాజ ఆరాధనోత్సవాలు

స్థానిక శ్రీరేణ గోపాలస్వామి ఆలయంలో నిన్న శ్రీ రామదాసు పథవారి అధ్యక్షతన పంచరత్న త్యాగరాజస్వామి ఆరాధనోత్సవములు ప్రారంభించబడినవి. ఉమాపతిగారిచే జరిగిన సభకు ఆంధ్ర విధాన సభ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. శ్రీ కె. నరసింహారావు ప్రార్థనా సంగీతం శ్రీ జి. ఎస్. ఎల్. ఆంజనేయులు (కార్యదర్శి) ముఖ్య అతిథిని పరిచయం చేశారు. శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి శ్రద్ధాంజలి సమర్పించిన తదుపరి శ్రీ ప్రణవానందస్వామి సభను ప్రారంభిస్తూ త్యాగరాజస్వామి వారి ప్రత్యేకతను గూర్చి, వారి జీవిత విశేషములను గూర్చి ఉపన్యసించి, శ్రీ కటారి వల్యనారాయణరావు అత్యంతాభిమానములతో సభ ముగిసింది. తదనంతరం ద్వారం మంగతాతగారు విజేత వాయిద్య కచేరి చేశారు. ఉదయం శ్రీ త్యాగరాజస్వామి ఆరాధన జరిగింది. శ్రీ నడ్డిపాటుగు వెంకటలక్ష్మీరావు శ్రీ బ్రహ్మయ్య ప్రభృతులకు రాత్రి విందు చేశారు. (స్వ. వి)

—:o:—

కృష్ణాజిల్లాలో కొత్తగా తంతి-తపాలా కార్యాలయాలు

బందరు, ఫిబ్రవరి 5: కృష్ణాజిల్లా, నందిగామ తాలూకా యలమర్రు, తమిరిస, తిరువీరు తాలూకా గంపలగూడెంలో కొత్త తపాలాశాఖ పోస్టాఫీసులు, పనుగొలనులో అంతర్యాలయం యిటీల ప్రారంభించారు. (స్వ. వి.)

భారత సైన్యములు లాహోరి రంగంలో ఇచ్చగిల్ కాలువ తీరమువున్న డోగ్రాలు గ్రామంలోకి ఉపసంహరిస్తున్న దృశ్యం.

కరువుబత్తెం పెంపుసమస్య: రాష్ట్ర ఎస్. జి. ఓ.ల వాదన

ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగులకు పరిశీలనలో వున్న మద్రాసు—మైసూరు రేట్లలో తాత్కాలిక కరువుబత్తెం మంజూరు చేయడం మంజూరుపై నిర్ణయం తీసుకోవలసి వస్తుందని రాష్ట్ర ఎస్. జి. ఓ.ల సంఘం సూచించింది. కాని రాష్ట్రప్రభుత్వం అప్పుడు ఆ సూచనను అమోదించలేదు. తాత్కాలిక కరువుబత్తెం మంజూరు ఎస్. జి. ఓ.ల సంఘం నిరసన తెలుపుతుందేమో, వేరు నిర్ణయకమవుతుందని పరిశీలనకు పంపింది. ఈ సంఘం కూడా తుదిరిపోర్టు ఇవ్వడానికి బదులు, తాత్కాలిక సూచనలుచేసి, త్వరలో మరొక నివేదికను ఇవ్వగలనని వాగ్దానం చేసింది. సమస్యను సమగ్రంగా పరిశీలించేస్థితిలో లేదని ఇలా చెప్పివుండవచ్చు. కాని సంఘంవారి పరిశీలనలు ముగిసి, కొన్ని నిర్ణయాలకు వచ్చే సరికి, ఈ సంఘ తాత్కాలిక నివేదిక సమర్పణకు పెట్టిన గడువు తీరిపోయింది. ఈ గడువును పొడిగిస్తేకాని, ఈ సంఘ నివేదికను ఇప్పుడు సమర్పించడానికి వీలులేదు. అయినా ఇలా చేయడానికి ప్రభుత్వం ఇష్టపడుట వల్లున్నట్టు కనిపించలేదు. దీనివలితంగా ఇప్పుడు ప్రతిష్టంభన ఏర్పడింది. మలభిమైన సమస్య క్లిష్టమైనదిగా తయారైంది.

కరువుబత్తెం లేదే ఉద్యోగుల లక్ష్యపూర్వక సమస్యగా రూపొందింది. దీనివలెక్కించడానికి ప్రభుత్వం తాత్కాలం చేస్తూవచ్చింది. అందువల్ల పెన్షనుదారుల మధ్యలో ప్రత్యేకచర్యకు దిగాల్సిన నిర్ణయం జరిగింది. కాని అందులో దేశాన్ని క్లిష్టపరిస్థితులు ఎదుర్కొన్నాయి. అందుచే ఎస్. జి. ఓ.ల తమ ఉద్యమాన్ని విరమించి, అత్యవసర పరిస్థితులకు లోనయినట్లుగా ప్రభుత్వంతో సర్వవిధాలా సహకరించారు. కాని ఈ పరిస్థితిలో కూడా ప్రభుత్వం పక్ష పక్ష నిర్ణయాలను ఉద్యోగులపాలిట రుద్దుతూ వచ్చింది. ప్రెసిడెంటుఖండం విడికాకట్టు ఏర్పాటు జరిగింది. పండగలేమీ సెలవులు, పిట్టుంటిలో మామూలు 10 పంటలు తగ్గించనే ఉత్తరువు జారీచేశారు. పిట్టుంటి పంపాలను పంచ్రదించుటందా పర్చేసు నిలుపుదలను మార్చుచేశారు. ఇలా పెరుగుతుండటం, ఉద్యోగులు పెరగడం ఇప్పటికీ నివారించేదేమీ చేయలేదు. ఏదేమైనా మరొక లోపం లేదు. ఇలా పరిస్థితులకి రావాలని ఎస్. జి. ఓ.ల సంఘం చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనాయి.

ఆంధ్రప్రదేశ్ ఎస్. జి. ఓ.లను మద్రాసు, మైసూరు రేట్లలో కరువుబత్తెం ఖాళ్లనే వాదన సరైనదని అంగీకరిస్తున్న ముఖ్యమంత్రి, అంటారు అనుకున్నప్పుడు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలవద్ద లేదని, కేంద్రం నుంచి సహాయం వస్తేకాని, ఏమీ చెప్పడానికి వీలుపడదని చెబుతూవచ్చారు. కాని క్రింది పట్టికనుబట్టి చూస్తే, మన రాష్ట్రం ఆర్థికస్థితి మద్రాసు—మైసూరుల స్థితి కంటే ఏమాత్రం తక్కువగాలేదని గ్రహించవచ్చు. (రివిజ్డ్‌రేటుకు అదాయాలు) (అంకెలు కోట్ల రూపాయలలో).

సంవత్సరం	ఆంధ్ర	మద్రాసు	మైసూరు
1959—60	80.43	80.41	55.96
1960—61	83.60	91.26	62.06
1961—62	84.16	91.34	65.94
1963—64	131.72	127.15	88.53
1964—65	19.57	19.82	11.21
1965—66	20.86	21.22	11.79

రాష్ట్రప్రభుత్వం అదనంగా నిర్ణయించిన సంవత్సరాలలో (ప్రకటనలోనూ వున్నవి. 1957—58 నాటి రెవెన్యూలు 1965—66 రెవెన్యూలతో పోల్చిచూస్తే సుమారు 3250 పంటలకు పెరిగినట్టు తెలుస్తున్నది. క్రింది అంకెలనుబట్టి ఈ సంగతి తెలుసుకోవచ్చు.

1957—58	62.33 కోట్లు
1958—59	67.52 ,,
1959—60	81.95 ,,
1960—61	85.29 ,,
1961—62	85.87 ,,
1962—63	112.88 ,,
1963—64	136.36 ,,
1964—65	142.69 ,,
1965—66	154.58 ,,

ఇక పరిపాలన వ్యయం (సివిల్ అడ్మిని (స్ట్రేషన్) అదే 1958—59 లో వున్న మాటికి 19 పంటల నుంచి 1965—66 లో మాటికి 13.4 పంటలకు తగ్గింది. వివరాలు ఇవి: (అంకెలు కోట్ల రూపాయలలో)

సంవత్సరం	పరిపాలనవ్యయం	తగ్గుదల శాతం
1958—59	12.50	19 శాతం
1960—61	14.97	17 ,,
1961—62	15.41	17.8 ,,
1962—63	17.24	15.0 ,,
1963—64	17.28	13.5 ,,
1964—65	19.57	13.1 ,,
1965—66	20.86	13.4 ,,

ఇప్పుడు ఆంధ్ర, మద్రాసు, మైసూరు (ప్రభుత్వాల పరిపాలన వ్యయం (సివిల్ అడ్మిని (స్ట్రేషన్) ఎలావున్నదీ (కిందపట్టికను చూస్తే తెలుస్తుంది :—(అంకెలు కోట్ల రూపాయలలో).

సంవత్సరం	ఆంధ్ర	మద్రాసు	మైసూరు
1960—61	14.97	14.89	7.61
1961—62	15.41	16.77	9.88
1963—64	17.28	17.71	9.71
1964—65	19.57	19.82	11.21
1965—66	20.86	21.22	11.79

20 జిల్లాలలో హెచ్చుపరిపాలన సిబ్బందికల ఆంధ్రప్రదేశ్‌లో సివిల్ పరిపాలనవ్యయం పెరుగుతున్న రాష్ట్రాలకంటె ఎంత తక్కువ పుస్తుందీ దీనినిబట్టి స్పష్టం అవుతూవుంది.

రాష్ట్రంలో బడ్జెటు కొరతలు కలవని, రిజర్వుబ్యాంకివద్దగా అప్పుచేయవలసి వస్తున్న దనేవాదన మరొకటి వుంది. కాని గత కొన్ని సంవత్సరాల బడ్జెట్టు అంకెలు చూస్తే, ఎంత త్వరారంభంలో పేసే అంచనాలకు, చివరకు వచ్చే అదాయానికి ఎంతగా వ్యత్యాసం వుంటుందో (కింది జాబితానుబట్టి తెలుసుకోవచ్చు: (అంకెలు కోట్లరూపాయలలో).

సంవత్సరం	అంచనా	వికరం
1958—59	+ 0.79	+4.10
1959—60	— 0.37	+7.32
1960—61	— 0.46	+0.31
1962—63	+ 1.75	+4.55

ఇక రిజర్వుబ్యాంకి నుంచి తీసుకునే అప్పులను గురించి ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు ఆందోళన చెందవలసినది ఏమీలేదు. పనూళ్లు తక్కువనేవున్న నెలలో చేసే అప్పు హెచ్చుగా వుంటుంది. పనూళ్లు పెరిగిన సమయంలో ఇది తగ్గిపోతుంది. ఇలా జరగడం సహజాలు.

అయితే ఎస్. జి. ఓ.లు కోరుతున్న కనీసపు కోరిక— పొరుగునవున్న మద్రాసు, మైసూరు రాష్ట్రాలతో పరామర్శించేలా కరువుబత్తెం. మైసూరాబాదులో స్పెషల్ అలవెన్సు. ఆంధ్ర, మద్రాసు, మైసూరులలో కరువుబత్తెం రేట్లు వ్యత్యాసాలను (కింది పట్టికనుబట్టి తెలుసుకోవచ్చు. (మద్రాసు, మైసూరు రేట్లు కేంద్రం రేట్లతో సమానంగా వున్నాయి.)

1965 డిశంబరు నుంచి కేంద్రం ఇచ్చే కరువుబత్తెం రేట్లు పెంచినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఇచ్చే కరువుబత్తెం రేట్లకు పొరుగు రాష్ట్రాల రేట్లకు మధ్య వ్యత్యాసం మరింతగా పెరగడం తథ్యం. అందువల్లనే రాష్ట్ర ఎస్. జి. ఓ.లు ఫిబ్రవరి 9 వ "నిరసన దినోత్సవం" జరుపుతున్నారు.

(రాష్ట్ర ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం కరపత్రంలోని భాగాలే ఈ వ్యాసం.)

వేతనం	కరువుబత్తెం మద్రాసు, మైసూరు	కరువు బత్తెం ఆంధ్ర	వ్యత్యాసం
89 రూ. వరకు	33 రూ.	28 రూ.	5 రూ.
90—149 రూ.	50 రూ.	35 రూ.	15 రూ.
150—209 రూ.	65 రూ.	47 రూ.	18 రూ.
210—300 రూ.	81 రూ.	51 రూ.	30 రూ.
301—326 రూ.	81 రూ.	వేతనం, డి. ఎ. కలిసి 351 రూ.లకు ఎంత తగ్గితే అంత.	
327—500 రూ.	81—90 రూ.	31 రూ.	59 రూ.
501—600 రూ.	90 రూ.	31 రూ.	59 రూ.

చంద్రమండల యాత్రకై కొలంబస్‌కోసిగిన్ ఆహ్వానం

వాషింగ్టన్, ఫిబ్రవరి 4: చంద్రమండల ప్రయాణానికి తగిన పోలు అటో లోపల నాకు సిద్ధమైనప్పుడు తనవంటి గ్రహాంతరయాత్రికుడు వచ్చినట్లు రాబోయే భారత రాయబారి శ్రీ టి. యస్. కౌల్‌కు పోయిటే ప్రధాన కోసిగిన్ నేడు అహ్వానించారు.

లఫ్టినీ ప్రధానికి పీడ్కోలు సందర్భంలో విమానాశ్రయానికి వచ్చిన సమయంలో లూనా—9 ప్రయోగ సాఫల్యాన్ని పురస్కరించుకొని భారత రాయబారి అభినందించగా శ్రీ కోసిగిన్ తలోక్కిగా బలి అన్నారు :— వచ్చే పర్యటన మనం ఇద్దరం కలిసి చంద్రమండలానికి వెడదాం.

ఉద్యోగులు - ఉద్యోగాలు

శ్రీ ఇ. వెంకట్రామయ్య రిసెర్చ్‌శాఖకు ఉపశీలయి, శ్రీ ఎల్. కేశవరెడ్డిస్థానే పనోయు కార్యదర్శిగా నియుక్తులయ్యారు. శ్రీ కేశవ రెడ్డి పంచాయతీరాజశాఖలో లక్కౌంట్స్ అధికారిగా రిపోర్ట్ అయ్యారు.

శ్రీ ఎం. కె. రహమాన్ సెలవునుంచి తిరిగివచ్చాక, హెల్త్‌శాఖలో శ్రీ కె. హెచ్. అహమ్మద్‌స్థానే పనోయు కార్యదర్శిగా నియుక్తులయ్యారు.

శ్రీ కె. హెచ్. అహమ్మద్ ఆరోగ్యం గృహనిర్మాణాలు, పురపాలక పంచాయతీ పరిపాలనాశాఖలలో శ్రీ వి. విశ్వనాథంస్థానే పనోయు కార్యదర్శిగా నియుక్తులయ్యారు. శ్రీ విశ్వనాథం సాధారణ పరిపాలనాశాఖలో సెక్షన్ ఆఫీసర్‌గా రిపోర్ట్ అయ్యారు.

అనంతపురంజిల్లాలో శ్రీ ఆర్. జి. నారాయణరాజు మొదటి తరగతి మేజిస్ట్రేట్‌గా నియుక్తులయ్యారు.

కడపజిల్లాలో శ్రీ ఎస్. రాధాకృష్ణయ్య రెండవతరగతి మేజిస్ట్రేట్‌గా నియుక్తులయ్యారు.

కర్నూలుజిల్లాలో శ్రీ మహమ్మద్ మస్తాన్ మొదటితరగతి మేజిస్ట్రేట్‌గా నియుక్తులయ్యారు.

అగ్నిమాపకదళం అసిస్టెంట్ డివిజనల్ ఆఫీసర్ శ్రీ డి. గజేంద్రం, డివిజనల్ ఆఫీసర్ పదవికి తాత్కాలికంగా నియుక్తులయ్యారు.

రాష్ట్రప్రభుత్వ జీవితబీమాశాఖ సీనియర్ అసిస్టెంట్ కార్యదర్శి కుమారి ఎం. చటోపాధ్యాయ తాత్కాలికంగా ఉద్యోగాభివృద్ధిపొంది, అదేశాఖలో కార్యదర్శులయ్యారు.

లోకల్ ఫండ్ అక్కౌంట్స్ జిల్లాఇన్స్పెక్టర్ శ్రీ ఎల్. కె. రామగోపాలరావు తాత్కాలికంగా ఉద్యోగాభివృద్ధిపొంది, లోకల్‌ఫండ్ అక్కౌంట్స్ అసిస్టెంట్ ఎగ్జామినర్ అయ్యారు.

శ్రీ ముస్తఫా అలీ అప్పర్ సెలవునుంచి తిరిగివచ్చిన అనంతరం శ్రీ పాటీ బఖోరిస్థానే హైదరాబాదులోని ఎయిర్‌పోర్ట్ అడ్మినిస్ట్రేటర్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టరుగా పనిచేస్తారు.

శ్రీ పాటీ బఖోరి, శ్రీ వి. సీతారామనారాయణస్థానే కడపజిల్లా జిల్లాకలెక్టరుకు పర్సనల్ అసిస్టెంట్‌గా పనిచేస్తారు.

శ్రీ వి. సీతారామనారాయణ, శ్రీ జి. వెంకటేశ్వర్యస్థానే పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారిగా పనిచేస్తారు. శ్రీ వెంకటేశ్వర్యు తహశీల్దార్‌పదవికి రిపోర్ట్ అయ్యారు.

హైదరాబాదు (ఉత్తరం)లో పౌరసత్వ సప్లయి డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న శ్రీ బి. జగన్‌సింగ్‌కు మహబూబ్‌నగర్‌పాటు సెలవు మంజూరు అయింది.

విజయవాడలో వాణిజ్యపన్నుల అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న శ్రీ బి. సత్యనారాయణ హైదరాబాదులోని అమ్మకం పన్ను ఆప్షిసర్ట్ ట్రిబ్యూనల్‌లో శ్రీ కె. పంజేశ్వరెడ్డిస్థానే ప్రభుత్వ ప్రతినిధిగా నియుక్తులయ్యారు. శ్రీ పంజేశ్వరెడ్డి ఉద్యోగాభివృద్ధి పొంది డిప్యూటీ కమిషనర్‌గా నియుక్తులయ్యారు.

నిజామాబాదులో వాణిజ్యపన్నుల అధికారిగా పనిచేస్తున్న శ్రీ వి. శ్రీరంగమూర్తి, హైదరాబాదు (దక్షిణం)లో వాణిజ్యపన్నుల మదింపు అధికారిగా బదిలీ అయ్యారు.

నాయుడుపేటలో వాణిజ్యపన్నుల అధికారి పౌరసరఫరాలు)గా పనిచేస్తున్న శ్రీ ఎస్. సుబ్బారావు, నిజామాబాద్‌లో శ్రీ శ్రీరంగమూర్తిస్థానే వాణిజ్యపన్నుల అధికారిగా నియుక్తులయ్యారు.

వైద్యశాఖలో అసిస్టెంట్ (పరిపాలన) డైరెక్టర్‌గా పనిచేస్తున్న శ్రీ బి. కుమార స్వామిరెడ్డి, శ్రీ ఎం. చంద్రప్రతిశేఖరరావు స్థానే గుంటూరు కలెక్టరుకు పర్సనల్ అసిస్టెంట్‌గా పనిచేస్తారు.

శ్రీ ఎం. చంద్రశేఖరరావు, శ్రీ సి. కోటయ్య హైదరాబాదులో వాణిజ్యపరిశ్రమలశాఖ డైరెక్టరుకు పర్సనల్ అసిస్టెంట్‌గా నియుక్తులయ్యారు. శ్రీ కోటయ్య హైదరాబాదు, శ్రీ టి. జి. సోలోమన్‌స్థానే హైదరాబాదు కలెక్టరుకు పర్సనల్ అసిస్టెంట్‌గా నియుక్తులయ్యారు.

తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక (డిప్యూటీ కలెక్టరు శ్రీ కె. కృష్ణ శ్రీ జి. కుమారస్వామిరెడ్డిస్థానే వైద్యశాఖ డైరెక్టరుకు అసిస్టెంట్ (పరిపాలన)గా పనిచేస్తారు.

శ్రీ కె. ఆర్. వరదరావు పెరవునుంచి తిరిగివచ్చాక, శ్రీ ఎ. సత్యనారాయణమూర్తిస్థానే తెనాలి రెవెన్యూ డివిజనల్ అధికారిగా పనిచేస్తారు.

శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి, శ్రీ వి. వెంకటేశ్వరరావుస్థానే లూర్పుగోదావరిజిల్లా అమలాపురం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్‌గా పనిచేస్తారు.

శ్రీ వి. వెంకటేశ్వరరావు జిల్లాగెజిటీర్స్‌కు అసిస్టెంట్ ఎడిటర్‌గా నియుక్తులయ్యారు.

నిజామాబాద్‌లో ప్రభుత్వ ధాన్యవ్యాపార పంపిణీ జిల్లామేనేజర్‌గా పనిచేస్తున్న శ్రీ పి. వారాయణరెడ్డి, లేబర్‌శాఖలోకి రిపోర్ట్ అయి, శ్రీ మహమ్మద్ జియాఉద్దీన్ స్థానే నిజామాసాగర్ ప్రాజెక్టు ప్రత్యేక డిప్యూటీ కలెక్టరుగా పనిచేస్తారు.

కవిరాజు త్రిపురనేని 23 వ వర్ధంతి సభ

తెనాలి, ఫిబ్రవరి 6: తెనాలి మూలక్రమంలో నిన్న తలారపాని మురిగొండ జ్వాలాపతి లింగశాస్త్రి అయ్యవారి అధ్యక్షతన విప్లవకవిరాజు, త్రిపురనేని రామస్వామి గారి 23వ వర్ధంతి సభ జరిగింది. సభకు పెద్దమంది విచ్చేసిరి. ప్రదేశంలో శ్రీ కవుల గోపాలకృష్ణమూర్తి కవిరాజుగారి వర్ధంతి సభ కార్యక్రమాలను నడిపినారు. శ్రీ నిజ్జా వీరయ్యగారు కవిరాజు రచనలలోని పద్యములు చదివి వినిపించారు. పద్య శ్రీ యుద్ధపల్లి కోటయ్య జాస్పన్, అచ్యుతరామయ్య, అత్తోట రత్నకవి, యం. చక్రపాణి, జి. వెంకటప్పయ్యశాస్త్రి, కవిరాజు అదర్శాలను సమర్పించి వివరించారు. అవుల గోపాలకృష్ణమూర్తిగారు అధిపతులను తెలియజేశారు. (స్వ. వి)

** దినఫలం **

మేషరాశి వ్యవహారాలు: ఫిబ్రవరి 7 సోమవారం. తిథి పంచమి. నక్షత్రం మఘ. తిథి 8 మంగళవారం ఉదయం 10.12 వరకు తిథి పంచమి. తరువాత షష్ఠి. నక్షత్రం మఘ.

వృషభరాశి: ఫిబ్రవరి 7 సోమవారం తిథి పంచమి. నక్షత్రం మఘ. (వృద్ధి యోగం మంచిది) 8 మంగళవారం ఉదయం 10.12 వరకు తిథి పంచమి. తరువాత షష్ఠి. నక్షత్రం సామాన్యం. (ధృతి యోగం మంచిది)

(పట్టుదలను, దుర్వ్యవహారమును గమనించవలెను)

మిథునం:— ఫిబ్రవరి 7 ఆదివారం మాట ఎలాగున్నా అన్ని వ్యవహారాల్లోనూ గౌరవప్రదమైనట్లుగా మాత్రం బాగా ఉంటాయి. కొన్ని వ్యవహారాల్లో మీ అంచనాలు చెప్పినవారు కూడా మీ దగ్గరకొచ్చి కోరవలసివస్తుంది. సహనముతోకూడిన వ్యవహారాలు తప్పకుండా లాభిస్తాయి. మీకు అంటగా యిష్టం లేకపోయినా కొంతమంది పెద్దల వ్యవహారాల్లో జోక్యం చేసికొనవలసివస్తుంది. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు రాగల సూచనలు ఉన్నాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో కొత్త సమస్యలు తలెత్తుతాయి. కీర్తయాత్రలు చేస్తారు. విద్యార్థులు సాధారణంగా బృహత్కార్యాలు రాగలవు

7-2-1966 సోమవారం

శక సం. 1887 మాఘమాసం 18)

మేషం

బాగస్వాములతో కలసి

వేదరికంపై పోరాటమే ప్రస్తుత ముఖ్యకర్తవ్యం

— ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటన

గౌహతి, ఫిబ్రవరి 6: భారతదేశ నిర్మాణానికి విరోధి అయిన పేదరికంపై పోరాటం కొనసాగించమని ప్రధాని ఇందిరాగాంధి ప్రజలను కోరారు.

"దేశ పరిపాలనను రక్షించటంలో సైనిక దళాలు ప్రశంసనీయమైన కృషి చేశాయి. అట్లాగే పేదరికంపై జరిగే పోరాటంలో ప్రజలు ఇంకా ఆక్రమత్తులై వుండాలి" అని ఆమె అన్నారు.

దేశంలోనుండి పేదరికాన్ని, వెనుకబడిన తనాన్ని తరిమివేయలేకపోతే దేశం బలహీనంగానే వుండి పోతుంది. అందుచేత దేశం బలపడాలంటే పేదరికాన్ని తరిమివేయాలని ఆమె వాక్రి చెప్పారు.

స్వాతంత్ర్యం సంపాదించినప్పటి నుండి దేశం ఎన్నో సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చినదు బోర్డర్ వార్ నివారాశయం మీటింగులో జరిగిన ఒక పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీమతి గాంధి అన్నారు. ఆమె ఈ సభలో పది నిముషాలు ప్రసంగించారు.

"సర్వ శక్తులు వినియోగించి దేశంలో అధిక ఉత్పత్తి పెంచాలి. ఐకమత్యం, సమైక్యత అనేవే దేశానికి వెన్నెముకలాంటివి. దేశ పురోగతికి అందరూ సమైక్యతతో కృషిచేయాలి.

"దేశంపై విదేశాల దురాక్రమణ జరిగినప్పుడు ప్రజల సమైక్యం నిలిచారు. అది అపూర్వం. దీనివలనే దేశానికి శక్తి సమకూరుతుంది" అని ప్రధాని అన్నారు.

—:o:—

భారత్ పాక్ లమధ్య శాంతి స్థాపన

తాష్కెంట్ ఒప్పందం పాత్రికు శ్రీమతి ఇందిర ప్రశంస

దిల్లీ, ఫిబ్రవరి 5—తాష్కెంట్ ఒప్పందం భారత్, పాకిస్తాన్ మధ్య మళ్లీ శాంతి నెలకొనేందుకు తోడ్పడిందని, ఇప్పుడు రెండు దేశాలు శాంతిని పరిరక్షించి, ప్రగతి సాధనకోసం తీవ్రంగా కృషి చేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నే డిక్కడ అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడ బహిరంగ సభలో హిందీలో ప్రసంగిస్తూ, దేశ రక్షణలో పాటు శాంతి సాధన చూపిన వ్రర్గీయ లాల్ బహదూర్ శాస్త్రికి జోహార్లర్పించారు.

భారతజాతి దారిద్ర్యం, నిరక్షరాస్యతపై పోరాటం సాగిస్తున్నది. కమక మనకు శాంతి అవసరమని ఆమె చెప్పారు.

ఆహార సమస్య నేడు దేశాన్ని ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య అని ఆమె చెబుతూ, దిగుమతి ఆధారం దేశంలోని నిల్వలను అందరికీ సమానంగా సంపిణీ చేసేందుకు ప్రభుత్వం తాయత్తులా కృషి చేయుగలదని తెలిపారు.

భారత్ సాధించిన ప్రగతిని గురించి విమర్శించే వారు వున్నప్పటికీ, స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత సాధించిన ఫలితాలను ఎవరూ కాదన జాలరని ఇంతవరకు భారత్ సాధించిన ప్రగతి పట్ల అంతర్హర్షం తెలిపారు అన్నారు.

దారిద్ర్యం, నిరక్షరాస్యత, వెనుకబడిన తనాన్ని నిర్మూలించేందుకు అంతా సమైక్యంగా కృషి చేయాలని ఆమె కోరారు.

—:o:—

భారత్ పా సైన్యాల ఉపసంహరణ

అమృత్‌సర్‌లో సైనికాధికారుల చర్చలు

అమృతసర్, ఫిబ్రవరి 5: తాష్కెంట్ ప్రకటన ననుసరించి ఫిబ్రవరి 25 వ తేదీలోగా సేనల ఉపసంహరణ విషయమై భారత్ పాకిస్తాన్ దేశాల సైనికాధికారులు నేడు సమావేశమై చర్చలు జరిపారు. ఈ సమావేశం సమితి అధ్యక్షత జరిగింది.

ఈ సమావేశం స్నేహ పూర్వక వాతావరణంలో జరిగినదని [illegible] వర్గాలు తెలిపాయి. [illegible] సమితి [illegible] చెప్పారు.

విపాదగ్రస్త ప్రాంతాలనుండి భారత్ పాకిస్తాన్ దేశాల సైన్యాల ఉపసంహరణ విషయమై చర్చలు జరగనున్నట్లు తెలుస్తున్నది.

భారత సైనికాధికారి బ్రిగేడియర్ పి.కె. దళవాయా లెఫ్టినెంట్ కర్నల్ పి.కె. సింగ్, పాకిస్తాన్ సైనికాధికారి బ్రిగేడియర్ జనరల్ ఖిజ్రియాల్‌తోరా నాయకత్వం [illegible] చారు.

అమృతసర్ లోని వర్క్స్ దేవాలయాన్ని నేడు భారత సైనికాధికారి బృందం వారి నాయకుడు బ్రిగేడియర్ సింగ్ పాకిస్తాన్ సైనికాధికారి బృందం, వారి నాయకుడు బ్రిగేడియర్ జనరల్ ఖిజ్రియాన్ [illegible] కూడా వారు సందర్శించారు.

— :o: —

భారత్ పాక్ ల మధ్య పౌర విమానయాన సంబంధాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య పౌర విమాన యానాలు, ఒక దేశంపై మరొక దేశపు విమానాలు ప్రయాణాలు తిరిగి ప్రారంభించే విషయంలో రెండు దేశాల పౌర విమానయాన అధికారులు సమావేశమై చర్చలు జరపాలని భారత ప్రభుత్వ పౌర [illegible] డైరెక్టర్ జనరల్, పాకిస్తాన్‌లోని [illegible] శాఖ ప్రధానాధికారికి లేఖ వ్రాశారు.

చంద్రమండలంపై లూనా పరిశోధనలు సమాప్తి

మాస్కో, ఫిబ్రవరి 5: చంద్రమండలంపై రష్యా హెచ్చుగా దింపిన లూనా—9 రోదసీ నౌకద్వారా అక్కడి అరుపులను పరిశోధనా కార్యక్రమం నేటి రాత్రి సమాప్తం కానున్నట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

లూనా—9 లోని కెమెరాలు పోటో తీసిన చంద్రమండలగుహ ఉపరితల చిత్రాలను భూమి విజన్‌లో ప్రసారం చేస్తే చూడాలని సోవియట్ ప్రజలు ఆత్రతతో ఎదురు చూస్తున్నారు. చంద్రమండల దృశ్యాలను ఇతర దేశాల పత్రికలు ఇదివరకే ప్రకటించాయని రష్యన్లకు ఇంకా తెలియదు.

చంద్రమండల ఉపరితలంపై తుపానుల సముద్ర ప్రాంతంలో లూనా—9 దిగిన ప్రదేశాన్ని కచ్చితంగా నిర్ధారణచేసే నేడు ప్రకటించారు. 7.8 డిగ్రీల ఉత్తరం, 64.22 డిగ్రీల దక్షిణం రేఖలు కలిసే ప్రదేశంలో లూనా—9 దిగింది. అంటే "కేపెల్ రియోన్" జ్వాలాబిలానికి తూర్పున 62 మైళ్ల దూరంలో లూనా—9 దిగినట్లు భావించవచ్చు.

లూనా—9 నుంచి వస్తున్న సంకేతాలను కంప్యూటర్ల సహాయంతో సమాచారాల శాస్త్రవేత్తలు ఇంకా రూపొందిస్తున్నారని టాస్ వార్తాసంస్థ పేర్కొన్నది.

లూనా— 9 లోని ఆటోమేటికు ప్రసార సాధనాలు చంద్రమండల ఉపరితల దృశ్యాలను పలు విధాలుగా ప్రసారం చేస్తున్నాయి.

కజకిస్థాన్‌లోని బైకోనూర్‌వద్ద ఉన్న గ్రహాంతరయాన కేంద్రంలోని ప్రసార గ్రాహకయంత్రాలు లూనా నుంచి వస్తున్న సంకేతాలను మానిటర్ చేస్తున్న వాటికి అన్వయించి చెబుతున్నాయి.

భూమినుంచి పంపిన ఆదేశాలకు అనుగుణంగా లూనా—9లోని యంత్రాలు చంద్రమండలంలోని వివిధ దృశ్యాలను పోటోగ్రాఫ్ చేసి ప్రసారం చేశాయి.

ఈ చిత్రాలు అత్యుత్తమంగా ఉన్నాయనీ, వాటిని త్వరలో ప్రకటించడం జరుగుతుందని టాస్ వార్తాసంస్థ పేర్కొన్నది.

కనీసం తొలి చిత్రాలనైనా ప్రకటించటానికి ఇంతగా జాప్యం ఎందుకు జరుగుతున్నదో, కారణాన్ని పేర్కొనలేదు. ఈ ప్రయోగంద్వారా సాధ్యమైనన్ని చిత్రాలన్నీ పొందిన వెంటనే ప్రకటించాలని వారు భావిస్తుండవచ్చు. భారతప్రమాణికపు కాలం ప్రకారం నేటిరాత్రి 9.30 గంటలకు లూనా—9 సంకేతాలను కొంతసేపు ప్రసారం చేయటంతో చంద్రమండలంపై దానిద్వారా జరిగే పరిశోధనా కార్యక్రమం సమాప్తమవుతుంది. లూనా—9లోని వాయు పీడన, ఉష్ణోగ్రత, విద్యుచ్ఛక్తి దివ్యంగా ఉన్నాయి.

కేంద్రప్రభుత్వ కార్మిక, ఉద్యోగకల్యాణ, పునరావాస శాఖలమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఈ నెల 5 వ తేదీన న్యూఢిల్లీలో నిర్వాసుల ఆస్తిపాస్తుల సంరక్షణ, సెటిల్‌మెంట్ కమిషనర్ల సమావేశంలో ప్రసంగించారు.

యు. పి. విధానపరిషత్‌లో ప్రతిపక్షాల వాకౌట్

వాయిదా తీర్మానాలను సభాధ్యక్షులు త్రోసివేసినందుకు నిరసనగా

లక్నో, ఫిబ్రవరి 5: బనారస్ విశ్వవిద్యాలయం ఆవరణలోపల పోలీసులు బలప్రయోగం చేయటంపై చర్చకు ప్రతిపాదించబడిన అయిదు వాయిదా తీర్మానాలను సభాధ్యక్షులు శ్రీ దర్బారీలాల్ శర్మ త్రోసివేసినందుకు నిరసనగా, ఉత్తరప్రదేశ్ విధాన పరిషత్తులోని జనసంఘీతర ప్రతిపక్షాల వారందరూ, నిన్న సభలో నుంచి నిష్క్రమించారు

రాష్ట్ర హోంమంత్రి శ్రీ హర్‌గోవిందర్ సింగ్, ఈ విషయమై చేసే ప్రకటనను వినవలసిందిగా సభాధ్యక్షులు కోరినప్పటికీ తీవ్రమైన, ప్రజలకు అతిముఖ్యమైన సమస్యపై వాయిదా తీర్మానం చర్చింపబడాలని ప్రతిపక్షాలవారు పట్టుబట్టారు.

వాయిదా తీర్మానాలను ప్రవేశపెట్టటానికి వ్యతిరేకత ప్రకటిస్తూ, ప్రతిపక్షాలు చెబుతున్నది అంత ముఖ్యమైన సమస్య కాదని హోంమంత్రి హర్‌గోవిందర్ సింగ్ అన్నారు. రెవెన్యూబోర్డులో జుడీషియల్ సభ్యునిద్వారా ప్రభుత్వం ఈవరకే విచారణ ప్రారంభించిన దన్నారు.

సంఘటనను గురించి యింకా వివరాలు పేకరించవలసిందనీ, మధ్యాహ్నం ఈ విషయమై ఒక ప్రకటన చేయవలసిందనీ, సభాధ్యక్షులు హోంమంత్రిని కోరారు.

సభ్యాక్షుని రూలింగీకు అసంతృప్తులైన సంయుక్త సోషలిస్టు, స్వతంత్ర, ప్రజా సోషలిస్టు, సేవసలిస్టు, రిపబ్లికన్ పార్టీల సభ్యులు అందుకు అనమతి సూచకంగా సభలోనుంచి నిష్క్రమించారు.

ప్రజాస్వామ్య ప్రయోజనాల దృష్ట్యా సభలోనుంచి నిష్క్రమించటం మంచిది కాదని, అందు అటువంటి చెడుసంప్ర

మాతృప్రేమ

లండన్, ఫిబ్రవరి 5: మధ్య వయస్కురాలైన ఒక మాతృమూర్తి తనకుమారుని ప్రాణంకాపాడుకునేందుకు తన మూత్రపిండాలలో ఒకదానిని ఇచ్చివేసింది. ప్రాణాపాయకరమైన ఈ శస్త్రచికిత్సకు ఆమె సిద్ధపడ్డది. వైద్యులు విజయవంతంగా ఆమె శరీరంలోని మూత్రపిండాన్ని తీసి కుమారునికి అమర్చారు. ఆమె కోలుకుంటున్నది.

"నేను సాహసం చేయలేదు. నాకు భయంవేసి నా కుమారునికోసమే అది ఇచ్చాను. నా కుమారుణ్ణి నేను కాకపోతే మరెవరుకాపాడగలరు"ని ఆమె తనను అభినందించవచ్చినవారితో అన్నది.

సరికొత్త తేలుమందు

బొంబాయి, ఫిబ్రవరి 5: హోమీ బా విశ్వవిద్యాలయంలోని జంతుశాస్త్ర విభాగం అధ్యక్షులైన ప్రొఫెసర్ అహారన్‌ఘోష్, కొత్త తేలుమందును కనిపెట్టారు.

మామూలు పచ్చతేలుకాటుకు ఉపయోగపడే ఈ మందు సంవత్సరాల పరిశోధనా ఫలితమని 'న్యూస్ ఫ్రమ్ ఇండియా' పత్రిక ప్రకటించింది.

ఈ మందుపై జరిపిన తుది పరీక్షలవల్ల, లండన్‌లోని ఒక సంస్థ తయారుచేసిన మందుకన్నా యిది ఎన్నో రెట్లు శక్తివంతమైనదనియు, జనవరి పత్రిక ప్రకటించింది.

దర్యాప్తుకై మాజీన్యాయమూర్తి నియామకం

లక్నో, ఫిబ్రవరి 4: బెనారస్ హిందూ విశ్వవిద్యాలయ ఆవరణలో నిన్న విద్యార్థులకు, పోలీసులకు మధ్య జరిగిన సంఘర్షణలపై దర్యాప్తు జరిపేనిమిత్తం అలహాబాదు హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ మిథన్‌లా తమ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నియమించినట్లు అధికార ప్రకటన పేర్కొంటున్నది.

సంఘర్షణ కారణాలను, వాటికి కారకులు ఎవరు అనే విషయంపై ఆయన స్థీర్పు జరుపుతారు.

—:o:—

కోరికలు తీరేవరకు విశ్రమించము

యు పి ప్రతిపక్ష నాయకుని ఉద్ఘాటన

లక్నో, ఫిబ్రవరి 5: ప్రభుత్వం తమ కోరికలను తీర్చేంతవరకు ప్రతిపక్షం విశ్రమించదని, ఉత్తరప్రదేశ్ విధానసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ మాధవ ప్రసాద్ త్రిపాఠి నిన్న పత్రికా విలేకరుల సమావేశంలో చెప్పారు.

కాశీ హిందూ విశ్వవిద్యాలయం ఆవరణలో మొన్న జరిగిన అల్లర్లపై హైకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని రాష్ట్ర హోం మంత్రి తొలగింపుగాని రాజీనామాగాని, నేరస్తులయిన పోలీసు అధికారులకు వెంటనే శిక్ష విధింపు ప్రతిపక్షాలు కోరుతున్న పని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీపతి కృష్ణలనితోమాట్లాడినప్పుడు, ఆమె ప్రతిపక్షాల కోరికలను పరిశీలిస్తున్నట్టే కనిపించినదనీ, కాని తమ కేదీ తెలియనట్లు, సభలో ఆమె ప్రతిపక్షాల కోరిక లేమిటని అడిగారని శ్రీ త్రిపాఠి చెప్పారు. ఆమె ఈ వైఖరి తమను ఇరకాటంలో పెట్టిందన్నారు.

—:o:—

ప్రభుత్వానికి కేరళ ముస్లిం లీగ్ హెచ్చరిక

మంజేరీ, ఫిబ్రవరి 5—ఈ నెలాఖరులోగా కేరళలో బియ్యం రేషనింగు కనీసం ఎనిమిది అవసరాలకు పెంచకపోతే, రాష్ట్ర వ్యాప్తంగా తీర్చలేక ప్రతిపరికపై అందోళన ప్రారంభించే విషయం ఆలోచించగలమని కేరళ ముస్లిం లీగ్ ప్రకటించింది.

ముస్లిం లీగ్ కార్యనిర్వాహకవర్గం నిన్న ఇక్కడ సమావేశమయి భవిష్యత్తులో కార్యక్రమం రూపొందించేందుకు, శ్రీ ఇబ్రాహీం సులేమాన్ అధ్యక్షులుగా ఏడుగురు సభ్యులగల ఒక కార్యనిర్వహణ సంఘాన్ని నిన్న నియమించింది.

అందోళనలనుంచి విరమించుకోవలసిందిగా ముస్లిం లీగ్ విద్యార్థులను కోరింది.

"పన్నులభారం తగ్గించి వసూలు పటిష్టం చేయాలి"

ప్రభుత్వానికి భారతవాణిజ్య మండలుల అధ్యక్షుడు శ్రీ కిర్లోస్కర్ విజ్ఞప్తి

కలకత్తా, ఫిబ్రవరి 5: పన్నులను తగ్గించాలనీ, పన్నుల వ్యవస్థను పటిష్టం చేయటానికి ఎంతో అవకాశం ఉన్నదికనుక, అందుకు ప్రయత్నించాలనీ, భారత వాణిజ్య మండలుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎస్. ఎల్. కిర్లోస్కర్ నేడిక్కడ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

పరిశ్రమల ప్రారంభం సమావేశాన్ని ప్రారంభిస్తూ, పన్నుల వ్యవస్థను సమీక్షించి, పన్నులభారం తగ్గించేందుకు కృషి చేయవలసిందిగా కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారిని కోరుతున్నట్లు తెలిపారు. పన్నుల విధానాన్ని సరళీకరించి, పన్నుల వసూళ్లు పటిష్టం చేయటం ప్రభుత్వం అవసరం అని శ్రీ కిర్లోస్కర్ అన్నారు. పన్నుల తగ్గింపువల్ల ప్రభుత్వం ఆదాయం తగ్గినప్పటికీ, అయి తగ్గింపువల్ల దేశంలోని ఆర్థిక కార్యకలాపాలు ఉత్సాహాన్ని పుంజుకొని తత్ఫలితంగా ఆదాయాలు పెరుగుతవని ఆయన చెప్పారు.

ఆదాయపుపన్ను చట్టాలు, నిర్వహణలను సూక్ష్మీకరించి, ప్రచారబద్ధం చేసే విషయమై వాణిజ్యమండలుల సమాఖ్య ఇటీవల పరిశీలన జరిపి, ప్రభుత్వానికొక వినతిక సమర్పించినదని, శ్రీ కిర్లోస్కర్ అన్నారు. పన్నుల వ్యవస్థకు సంబంధించినంతవరకూ, వ్యక్తిగత ఆదాయాలపై, కంపెనీలలాభాలకుసంబంధించినవి దేశంలో ఉన్నంతటి విభిన్నమైన శిక్షలు మరే దేశంలో లేవనుకుంటున్నామని ఆయన చెప్పారు.

భారత్‌లో మొత్తం 19 రకాల శిక్షలున్నాయనీ, అవికూడా చాలా ఎక్కువగా ఉన్నవని ఆయన అన్నారు. ఈ కారణాలవల్ల పనులందరి పాడుపుచేసే శక్తి, పెట్టుబడిపెట్టే శక్తి నష్టగిర్లిందన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి సంబంధించినంత వరకూ, వివిధ నిబంధనలు, కంట్రోళ్లు కఠినత్వం తగ్గించవలసి ఉన్నదని, శ్రీ కిర్లోస్కర్ అన్నారు. సిమెంట్ కంట్రోలు తొంగిపుడు ఎరువులకు సంబంధించిన నిబంధనలు సడలింపుకు, ప్రభుత్వం గైకొన్న నిర్ణయంపట్ల హర్షం వెలిబుచ్చుతూ, పారిశ్రామిక సంస్థలను నడపటానికి సంబంధించిన ఇంకా ఎన్నో నిబంధనలు అలాగే ఉన్నవని ఆయన అన్నారు.

ప్రణాళికద్వారా జరుగుతున్న ప్రయత్నాలుగాని, సాంఘిక లక్ష్యంగాని దెబ్బతినకుండానే, పెక్కు నిబంధనలను సడలించవచ్చని శ్రీ కిర్లోస్కర్ అన్నారు. అనవసరమైన రెడ్‌టేపిజంనుంచి పరిశ్రమలను తొగ్గిస్తే, ప్రధాన లక్ష్యాలు చాలా నెరవేరుతాయనీ, ఉత్పత్తి పెంచాల్సిన పరిశ్రమలు ముందుకు ప్రధాన లక్ష్యంతో సాగగలుగుతవనీ ఆయన చెప్పారు.

వాణిజ్యపన్ను, పరిశ్రమలను ఎదుర్కొంటున్న రీతిలోనే సమస్యలను పేర్కొంటూ విదేశీమారకపు ద్రవ్యం రేషనింగుకారణ, రూపాయి యర్లోపాడా దుస్థితి కలదు, అయిన చెప్పారు. పెట్టుబడుల సర్దుబాటు సమస్యలు ముఖంగా పంక్షన్‌లో ఉన్నవనీ, అలాంటి పరిస్థితుల్లోనూడా బుణాలను తగ్గించటం పద్ధతులు పెంచటం అధికారులు అనుసరిస్తారని భావించారనీ ఆయన చెప్పారు.

సైగాన్, ఫిబ్రవరి 5: ఇక్కడకు 868 కి.మీ. దూరంలోగల ప్రాంతంలో అమెరికా విడుత్నామీ దళాలు నిన్న సమారు 21 మంది వియత్‌కాంగ్‌లను వధించినట్లు అమెరికా అధికార్లు ప్రకటించారు.

'గోధుమ పిండి కన్న గింజలే నయం'

విదేశీ సహాయంపట్ల భారత్ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: గోధుమ పిండి కన్న గోధుమలే ఉపయోగించుకోడం మేలని ప్రభుత్వ శాఖలు చలామణి భావిస్తున్నాయి. కేవలం గోధుమపిండి అవసరాలు తగ్గించుకోవటం చేయడం ప్రయోజనకరమనుకుంటున్నాయి.

ఆహార మంత్రిత్వశాఖ నిపుణులు, గోధుమల సహాయంపేరు దేశాలు పిండికి బదులు గింజలే భద్రపరి కొనటం మంచిదని భావిస్తున్నారు.

అయితే వాషింగ్టన్ అధికారులతో మంత్రిత్వశాఖలు చేస్తున్న ఇతర సీనియర్ ఉద్యోగులు సంప్రదింపులలో పిండి కన్నా గింజలు అది పుచ్చుకోవటమే అని, అది అయితే పిండిలేదని భావిస్తున్నారు. స్థానిక గోధుమల సహాయం భవిష్యత్తులో కొన్ని వారి పరిస్థితులలో భారత్‌లోని గోధుమ పిండిమరలకు బాగుపడ్డ లాభిస్తున్నా అటు దేశంలోని "పిండి మర" లకే అధికాలు లాభాలు అనుకుంటున్నారు.

మాఘపౌర్ణమి స్నానాలు

అలహాబాద్, ఫిబ్రవరి 5—బుధవారమే పుష్యమంలో చివరి ప్రధాన స్నాన ఘట్టమైన మాఘ పౌర్ణమి సంగమంలో 7 లక్షలమంది స్నానాలుచేశారు.

అధికారులు అందనా ప్రకారం మంగళవారం పుష్యమంలోని 5 ప్రధాన స్నాన దినాలలోనూ సమారు ఒకటోటి 29 లక్షలమంది త్రివేణి సంగమంలో స్నానాలు చేశారు.



వియత్నాంసమస్యపై అమెరికా విదానం

మా అపకాశాలు లేవని అధ్యక్షుడు జాన్సన్ వెల్లడి

వాషింగ్టన్, ఫిబ్రవరి 4: వియత్నాం పరిస్థితులపై తాము హేతుబద్ధంగా కట్టుబడ్డ నిర్ణయాలకు సంబంధించిన ఉన్నతాధికారులతోను, నిపుణులతోను, జరిపే చర్చలవల్ల అమెరికా విధానంలో ఏమేనామార్పు సంభవమని అనుకోవడంలేదని, అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ విలేకరులతో చెప్పారు.

5వ తేదీనాడు "హనోయిలాలా"కు వెళ్లి అక్కడి సైగాన్‌లో అమెరికా రాయబారి అయిన కాబోట్ లాడ్జ్‌తోను, వియత్నాం అమెరికా సైన్యాధిపతి అయిన విలియం వెస్ట్‌మోర్లాండ్‌తోను దక్షిణ వియత్నాం ప్రధాని మంత్రి ఎన్‌గుయెన్ కావోతోనుచర్చలు జరుపుతారు. తిరిగి మంగళవారము రాత్రికి తాము వాషింగ్టన్ చేరి చేయాలమకుంటున్నామని శ్రీ జాన్సన్ అన్నారు.

తాము హేతుబద్ధంగా సైనిక సైనికేతర వ్యవహారాలను పూర్తిగా తెలుసుకొనగోరి వెళ్తున్నామని శ్రీ జాన్సన్ అన్నారు.

అమెరికా వియత్నాం శాంతికై కాయశక్తులా కృషి చేస్తూనే ఉంటుందని ఆయన అన్నారు.

మెరికా ప్రభుత్వంపై సెనెటర్ మోర్స్ విమర్శ

వాషింగ్టన్, ఫిబ్రవరి 5: వియత్నాంలో జరిపిన రహస్యాలను అమెరికా ప్రజలకు ప్రభుత్వం వెల్లడించటంలేదని, అమెరికన్ సభ్యుడు వేన్‌మోర్స్ (డెమొక్రాట్) ఆరోపించారు. రహస్యాలను దాచే ప్రభుత్వాన్ని తాము సమర్థించబోమనీ, విషయాలను తెలుసుకునే హక్కు అమెరికన్ ప్రజలకు కలదనే తాము భావిస్తున్నామనీ, [illegible] అన్నారు.

సెనేట్ విదేశ సంబంధాల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ మోర్స్ పై విధంగా అన్నారు.

రక్షణమంత్రి శ్రీ రాబర్ట్ మెకనమారా, సైన్యం ప్రధానాధికారి జనరల్ ఎర్ల్‌విలర్ సోమవారమువాడు, సంఘంతో ప్రవేటుగా మాట్లాడతారని, సంఘం అధ్యక్షులు విలియమ్ ఫుల్‌బ్రైట్ ప్రకటించగా శ్రీ మోర్స్ పై విధంగా విమర్శించారు.

అంతర్జాతీయ ఒప్పందాలను, శ్రీ మెకనమారా, భంగపరుస్తున్నారని, సంఘం సమావేశాలు బహిరంగంగానే జరుగవలసి ఉన్నదిగనుక, రహస్య సమావేశాలకు తాము పోజరు కామని శ్రీ మోర్స్ అన్నారు.

వియత్నాంలో అమెరికా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని పెక్కుమంది సెనేటరులు తీవ్రంగా విమర్శించారు.

దక్షిణ వియత్నాం ప్రభుత్వానికి ప్రజల మద్దతు లేదనీ, పరిస్థితి ఏడాది క్రితంకన్నా ఏమాత్రం మెరుగుకాలేదని, సెనేటర్ ఫుల్‌బ్రైట్ అన్నారు.

దక్షిణ వియత్నాం ఆర్థిక వ్యవస్థలోని కొన్ని రంగాలలో తీవ్రమైన అవినీతి పేరుకుని ఉన్నమాట నిజమేనని అంగీకరిస్తూ, అందుకు అమెరికాదళాలు కారకులు కారని, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ శ్రీ డేవిడ్ బెల్ అన్నారు.

6 మంది వియత్నామీ సమాచారాధికారులపథ వియత్‌కాంగ్‌ల చర్య

సైగాన్, ఫిబ్రవరి 5: ఇక్కడకు 40 కి.మీ. ఈశాన్యంగా ఒకచోట దక్షిణ వియత్నామీ గూడచారి దళంపై వియత్‌కాంగ్‌లు తీసిన దాంగ దెబ్బ ఫలితంగా ఆరుగురు మరణించారు.

ఒక స్త్రీ మాత్రం తప్పించుకో గలిగింది.

మిల్లర్లు స్వయంగా కట్టుబాట్లు ఏర్పాటు చేసికోవాలి: సుబ్బారెడ్డి హితవు

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, ఫిబ్రవరి 6: తూర్పుగోదావరి జిల్లా మిల్లర్ల అసోసియేషన్ 9వ వార్షికోత్సవము జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. వి. ఆర్. కృష్ణంరాజు అధ్యక్షతక్రింద జరిగింది. ఉదయం గౌరవార్థం శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఆహార, వ్యవసాయ నీటిపారుదల శాఖామాత్యులకు సన్మానం, దేశరక్షణనిధికి సువర్ణకంటమాల సమర్పణ జరిగాయి. శాసన సభ్యుడు శ్రీ ధంటు భాస్కరరావు, గోదావరి బరాజీ నిర్మాణం సత్వరం జరిగినందువల్ల, గోదావరి నీటిపై పెద్ద ప్రాజెక్టు ఏదైనా చేపట్టినందువల్ల దేశంలో ఆహారకొరత తీరగలదనిని.

మధ్యాహ్నం శ్రీ కృష్ణంరాజు అధ్యక్షతక్రింద సమావేశ జరిగింది. రైతులు, మిల్లర్లు, వ్యాపారస్థులు అందరు ఋణపర్యవసానైన ప్రవర్తించినవాడు దేశంలో ఆహార కొరత కలగదని అధ్యక్షులు చెప్పారు.

కార్యదర్శి శ్రీ భాస్కరశర్మ తమ నివేదిక సమర్పిస్తూ, మిల్లర్ల యిబ్బందుల వెల్లడించిరి. ఆంధ్రరాష్ట్ర రైసు మిల్లర్సు అసోసియేషను సహాయకార్యదర్శి శ్రీ లోకయ్య గోవె సంచులధర పెరుగుదల గురించి, బియ్యం పాలిష్ గురించి, లోజవారీ ఆకపుంటు దాళాలు గురించి కష్టాలు వెలువరించిరి.

జిల్లా మిల్లర్ల సంఘాధ్యక్షులు శ్రీ సైనారాయణమూర్తి, ఆహార ధాన్యాల కార్పొరేషనుకు 50 శాతం స్థానిక సరఫరా 50 శాతం సప్లయి చేసే విధానము క్రింద ప్రస్తుత ఏర్పాటు సవరించాలనిని, ఎలెక్ట్రిసిటీ పవర్ కోత తీసెయ్యాలనిని.

మంత్రి సుబ్బారెడ్డి సమాధానమిస్తూ, కోఆపరేటివ్ మిల్లు పెట్టినందువల్ల పెరిగే సమాజంలో ప్రస్తుత మిల్లులకేమీ యిబ్బంది రానిదనియు, పాలిష్ గురించి న్యాయశాఖవారు పరిశీలిస్తున్నారనియు, ఆహార కార్పొరేషనుకు 75 శాతం, కలెక్టరు ద్వారా ప్రజలకు 25 శాతం మిల్లర్లు ఆహార ధాన్యాలు సరఫరాచెయ్యడంలో కల యిబ్బందేమీ తాము గుర్తించలేక పోయామనియు, మిల్లర్లు రయామ్మంది (పాల్లర్, షెల్లర్, మిల్లర్లు కలిసి) ఒక యూనియనుగా ఏర్పడి తామె ప్రభుత్వ నిర్ణయాలనుసరించి అజమాయిషీ చేసుకుంటూ కొన్ని సిద్ధాంతాలననుసరించి సబబుగా నడుచుకుంటే అందరికీ మేలు కలుగుననియు చెప్పిరి. తాము ఎవరికీ అన్యాయము జరిగితే సహించమనియు, అట్టి అన్యాయమును తామరికట్టలేనప్పుడు రాజీనామాచేయుటకు వెనుకాడమనియు ఉద్ఘాటించిరి. గవె సంచుల ధరను గురించి, యితర ఖర్చుల గురించి ముడు సూచనలు కొనసాగిన జరుగుననియు, కలెక్టరు 25 శాతమున్నా ఎక్కువ తీసుకొనే అధికారమివ్వితమనియు శ్రీ సుబ్బారెడ్డి చెప్పిరి.

శ్రీ అంచటి సూర్యనారాయణమూర్తి (కార్యదర్శి) వందన సమర్పణతో సభ ముగిసింది.

అంతకు ముందు తూర్పు గోదావరి జిల్లా రైసు మిల్లర్సు అసోసియేషన్ వ్యవస్థాపకులు కీ. శే. దిట్టకవి వేంకటశేషగిరిరావు చిత్రపటమును శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు (ప్రభుత్వ ప్రధాన సచేతకు) ఆవిష్కరించిరి.

కుటుంబము అంతటికి ఫోస్‌ఫోమిన్‌వల్ల ఆరోగ్యము కలుగును.

ఫోస్‌ఫోమిన్‌లో విటమిన్ బి కాంప్లెక్స్ మరియు అనేక గ్లయినరో ఫాస్ఫేట్‌లు గలవు .... అని మీ కుటుంబమును జాగ్రత్తగా పరిశీలించి ఆరోగ్యముగా మంచిపు. ఇంట్లో ఫోస్‌ఫోమిన్‌తో, అలసట, ఆయాసము ఇంక ఎంతమాత్రమూ వుండవు. ఫోస్‌ఫోమిన్ శక్తి నిచ్చును. ఆకలిని అధికము చేయును. సహనశక్తిని పెంపొందించును. మరియు శరీరమునొక్క విరోధక శక్తిని ఎక్కువ చేయును. కుటుంబములో అంతా ఫోస్‌ఫోమిన్‌తో ఆరోగ్యమును పొందుదురు—అది అవసరమైన పండు రుచిగల విటమిన్ టానిక్.

భారత్, పాకిస్తాన్ తాష్కెంట్ ఒప్పందానికి వ్యతిరేకత

— శ్రీమతి ఇందిరాగాంధీ వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: "తాష్కెంట్ ఒప్పందం ఋజు మార్గంలో నిర్ణయించిన పరిష్కార చర్య అది శాంతి వాతావరణంలో చేసుకున్న తీర్మానంలని" ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఢిల్లీలోని జర్మనీ రేడియో వీక్షకులకు యిచ్చిన ప్రత్యేక యింటర్వ్యూలో ఉద్ఘాటించారు. ఈ సంగతి యిక్కడి తూర్పు జర్మనీ వార్తా సంస్థ ప్రకటించింది.

తాష్కెంట్ తీర్మానంలోని ప్రధాన అంశాలు జర్మనీకి కూడా వర్తిస్తాయా? అన్న ప్రశ్నకు శ్రీమతి గాంధీ యీ ఒప్పందం లోని ప్రధాన సూత్రాలు ఏ సమస్యకైనా పరిష్కారానికే వర్తింపజేయవచ్చునని తాము భావిస్తున్నామన్నారు.

ఆమె యిలా అన్నారు: "భారతదేశం ఎప్పుడూ శాంతికోసమే మొగ్గచూపుతున్నది. ముఖ్యంగా ఈ యిరుగుపొరుగు దేశాలతో శాంతిదేశం ఏర్పడ్డప్పుడూ శాంతినే వాంఛిస్తూ వున్నది."

"ఈ రెండు దేశాలు నిర్మాణాత్మక ప్రగతికి మారుగా తమ శక్తియుక్తి అదనాలను యుద్ధాలలో వృథా చేయడం శోచనీయం" అని ఆమె అన్నారు.

తాష్కెంట్ ఒప్పందానికి భారతదేశం అక్షరాలా కట్టుబడి ఉంటుందని ఆమె ప్రకటించారు.

"అయితే భారతదేశంలో కొంతమంది వర్గాలకు, అలాగే పాకిస్తాన్‌లోని కొన్ని వర్గాలకు యిది నచ్చలేదు. వీరిని మేము ఒప్పించగలగాలి" అని ఆమె పేర్కొన్నారు.

"భారతదేశం ఉద్దేశమేమిటో అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించడానికి ముందు అక్కడి తర్వాత ఒకటైనా వైరాలను, అభిప్రాయ భేదాలను పరిష్కరించుకుంటూ రావాలి"

జర్మనీలోని ప్రజలు తాష్కెంట్ తీరు పరిష్కారం అక్కడ కూడా వర్తింపజేస్తే బాగుంటుందని అనుకుంటున్నారని ఆ రేడియో విలేకరి అన్నమాటకు శ్రీమతిగాంధీ రెండు వైరంతో వున్న రాజ్యాలు ఒకచోట సమావేశమై పరిష్కారాన్ని అన్వేషించడమే యీ సూత్రం ఏ రెండు దేశాలమధ్య నైనా వర్తిస్తుందని అన్నారు.

ఆమె జర్మన్ ప్రజాస్వామ్యకాలకు రిపబ్లికు ప్రజలకు తమ శుభాకాంక్షలందజేశారు.

—:o:—

పేరెలు, ధోతులు తయారీ

చేనేతగల్లకు మాత్రమే ప్రత్యేకించాలని విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 5: మిల్లులలో తయారు చేయడం మరమగ్గాల సంఖ్యను పెంచాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసి అందుకు అభ్యంతరం లేదనీ, అయితే పేరెలు, పేరెలు, మోదలైన వాటిని తయారు చేసేందుకు చేనేతగ్గలను మాత్రమే అనుమతించాలని ఆంధ్ర ప్రదేశ్ చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసిన ఉప సంఘం విజ్ఞప్తి చేసింది.

ఉప సంఘం ఇటీవల సమావేశమై ఆమోదించిన తీర్మానంలో ఇంకా యిలా ఉంది: ప్రస్తుతం మిల్లులలో రెండు లక్షలకు పైగా ఆటోమేటిక్‌కు మగ్గాలు ఉన్నాయి. మిల్లులతో నిమిత్తం లేకుండా లక్షకు పైగా మరమగ్గాలు, 30 లక్షలకు పైగా చేనేతగ్గాలు ఉన్నాయి. ఈ మగ్గాలన్నీ సంవత్సరం పొడవునా పని చేసినట్లయితే 1500 కోట్ల గజాల వస్త్రం తయారు అవుతుంది. వస్త్రం అవసరాలు సాలుకు 1100 కోట్ల గజాల మేరకు మాత్రమే ఉంటాయని అంచనా.

—:o:—

అదిలాబాదు జిల్లాలో జొన్న ఎగుమతిపై ఆంక్ష

రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 5: అదిలాబాదు జిల్లాలో జొన్న ఎగుమతి కంట్రోలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేసింది. ఇది తక్షణం ఆ జిల్లాలో అమలులోకి వస్తుంది.

ఈ ఉత్తర్వును అనుసరించి ఏ వ్యక్తి వర్కిటో పొందిలేనప్పు జొన్న ఎగుమతి చేయడానికి ప్రయత్నించరాదు. జొన్న ఎగుమతిని ప్రోత్సహించరాదు. అయితే ప్రయాణీకులు తమ సామానులో పాటు నగుతున రెండు కిలోగ్రాముల జొన్నలు తీసుకు వెళ్లవచ్చు.

—:o:—

మ్యూనిక్, ఫిబ్రవరి 4: తూర్పు పాకిస్తాన్‌లో 25వ తేదీన సంభవించిన హెలికాప్టర్ ప్రమాద సంబంధాన తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్, పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌కు ఒక సందేశం పంపించారు. ఈ ప్రమాదంలో 25 మంది మరణించారు.

తాష్కెంట్ ప్రకటన పాకిస్తాన్‌కు నష్టం

పాక్ ప్రతిపక్షనాయకుల విమర్శ

లాహోర్, ఫిబ్రవరి 6: తాష్కెంట్ ప్రకటనపై భారత్‌తో పాటు పాకిస్తాన్ సంతకాలు చేసినందుకు పాకిస్తాన్ ప్రతిపక్ష నాయకులు ఇద్దరు నిన్న విశేషంగా విమర్శించారు. ఇందులో ఒకరు మాజీ ప్రధాని అయిన చౌధురి మహమ్మద్ అలీ. రెండవవ్యక్తి అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు ఇదివరలో కుడి భుజంగా పనిచేసిన లెఫ్టినెంట్ జనరల్ మహమ్మద్ అజామ్‌ఖాన్.

ప్రతిపక్షాలయిన అవామీలీగ్, నిజామీ లీగ్, జమాతీ ఇస్లామ్, ముస్లిం లీగ్ మండలి సంయుక్త సమావేశంలో చౌధురి మహమ్మద్ అలీ మాట్లాడుతూ తాష్కెంట్ ఒప్పందంతో పాకిస్తాన్ కాశ్మీర్ విషయంలో తన వైఖరికి స్వస్తి చెప్పిందన్నారు.

కాశ్మీర్ పై రాజీపడుకూడదని మహమ్మద్ అజామ్‌ఖాన్ పేర్కొన్నారు. తాష్కెంట్ ప్రకటన భారత్‌కు అనుకూలంగా ఉందని ఆయన చెప్పారు.

—:o:—

అస్సాం సమస్యలు: ఇందిరాగాంధీ హామీ

గౌహతి, ఫిబ్రవరి 5: "అస్సాం సుందరమైన ప్రాంతం. కాని యీ రాష్ట్రంలో కొన్ని చిక్కు సమస్యలు కూడా ఉన్నాయి నేను వీటి పరిష్కారంకోసం నా శాయశక్తులా కృషి చేస్తాను" అని ప్రధాని శ్రీమతి గాంధి నేడు యిక్కడ విమానాశ్రయంలో దిగుతూనే ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ హామీ ఇచ్చారు.

"అస్సాం వస్తూ ఉంటే తనకు స్వగ్రామానికి వెళ్తూ ఉన్నట్లే ఉన్నద"ని ఆమె పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శనివారం పాయకలం గుంటూరులో హరిజన శాఖల వార్షికోత్సవ సభలో ప్రసంగించి నప్పుడు తీసిన ఫొటో.

మహిళాసంక్షేమశాఖ సేవికల దుస్థితి

బి. డి. ఓ.ల అధికారంనుంచి తప్పించి రవాణా వసతి కలిగించవలసిన అవసరం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, ఫిబ్రవరి 5: మహిళా సంక్షేమ శాఖామంత్రి—శ్రీమతి సదాలక్ష్మి గారు ఈ మధ్య ఈ జిల్లా పర్యటించినప్పుడు— ఈ జిల్లా మహిళా సంక్షేమాధికారుల పరిస్థితులు బయటపడింది.

నిజానికి అనేక విధాల సమర్థులైన గృహిణులు ఈ శాఖలో ఉద్యోగస్థులు. జిల్లా అధికారి జిల్లా అంతా పర్యటించాలి. బస్సు సర్వీసులు తప్ప, వీరికి ఆధారం లేదు. బస్సు దగ్గర సీటు కొరకు నిలబడే టప్పటికే కాలం అయిపోతుంది. వీరి మొర ఆలకించేందుకు ఎవరూ ఆసక్తిగా లేరు. నిజానికి ఈ శాఖలో ఏ మాత్రం పని జరగాలన్నా వీరికి జీపులు ఇస్తేనే కావి వీరిశాఖ పని అమలు జరపటం చాలా కష్టమని చాలా మందిమంత్రికీ, సంక్షేమ శాఖ డైరెక్టరుగారూ చెప్పారు.

స్త్రీ సంక్షేమ శాఖలో ఉన్న గ్రామ సేవికలూ, ముఖ్య సేవికలూ, కొన్ని అధికారాలూ జిల్లా బి. డి. వో.ల అధికారం కింద ఉండటంవల్లను చాలా కష్టాలు అనుభవిస్తున్నారు.

మొన్నను "నన్ను ఫలానా సమితి నుంచి ట్రాన్స్‌ఫరు చేస్తారా? ఒక నేను ఉద్యోగమునకు రిజైన్ చేసి వెళ్లిపోనా" అని ఒక ముఖ్యసేవిక అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ ఉమన్ వెల్‌ఫేర్ ఆఫీసరు గారికి చెప్పుకున్నారు.

ఇది వరలో కొందరు కందరు బి. డి. వోల బాధపడలేక రిజైన్ చేసి వెళ్లారు.

ఆంధ్ర ప్రభుత్వము వీరిని బి. డి. వో.ల పరిపాలనలోంచి తొలగించి విద్యా శాఖకు కానీ, మహిళా సంక్షేమ శాఖకు కానీ అప్పగించరాదా అని మంత్రిని అడిగితే అలోచిస్తామన్నారు.

శాఖాధిపతుల కార్యాలయం సూపరింటెండెంట్ల జీతాలు

కొత్తగ్రేడువల్ల నష్టం రాకూడదని ఉత్తర్వు

హైదరాబాదు, ఫిబ్రవరి 4: శాఖాధిపతుల కార్యాలయాల్లో రు. 180 నుండి రు. 210 మధ్య జీతం తీసుకునే సూపరింటెండెంట్ల కొత్తగ్రేడు (రు. 180 నుండి 400 క్రింద కు మారినప్పుడు వారికి నష్టం కలుగ కూడదని ప్రభుత్వంవారు ఉత్తర్వు చేశారు.

మామూలు నిబంధనల క్రింద వారిని పర్దుబాటు చేయుటకు బదులు ఈ సూపరింటెండెంట్లకు ఆ పై స్కేలు ఇవ్వాలని సమిష్టి పిటిషన్ పెట్టింది మండలికి సూచించినట్లు హైదరాబాద్ ఉద్యోగుల కేంద్రసంఘం ప్రధానకార్యదర్శి శ్రీ కె. ఆర్. ఆచారి చెప్పారు.

ప్రావిడెంట్‌ఫండ్ నిబంధనల ద్వారా విద్యుచ్ఛక్తి శాఖలో పనిచేసే వారికి సరళ పింఛన్ నిబంధనల సౌకర్యాన్ని అమలు జరిపే ప్రతిపాదనను ప్రభుత్వం అంగీకరించినట్లు తెలియజేశారు. త్వరలోనే ఉత్తర్వులు జారీకానున్నవనీ అందుకు యూనియన్ తరపున కృతజ్ఞతలు ప్రభుత్వానికి అందజేశారు.

నగరంలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు కుటుంబ నియంత్రణ సౌకర్యాలు సమకూర్చే పరిధిలోనికి ప్రభుత్వానికి ఒక కార్య క్రమాన్ని పంపినట్లు కార్యదర్శి తెలియజేశారు.

కుటుంబపు పింఛన్ రెట్టింపు చేయుటకు, తక్కువ జీతం ఉద్యోగులకు ఋణ వివాదాలు నిమిత్తం జీతానికి 20 రెట్లు ఋణం ఇవ్వడానికి పంజరంధించి ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేసినట్లు వాటిని ప్రభుత్వం సుముఖంగా పరిశీలించగలదని ఆశిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

—:o:—

ట్రక్కు బోల్తాపడి 8 మంది దుర్మరణం

మరి 14 మందికి గాయాలు

హజారీబాగ్, ఫిబ్రవరి 6: కార్మికులతో వరఫారీ వెడుతున్న ఒక ట్రక్కు బరీడీ గ్రామంవద్ద బోల్తాపడంతో నలుగురు అక్కడికక్కడే మరణించారు. మరినల్గురు ఆసుపత్రికి తీసుకొని వెడుతుండగా ప్రాణాలు కోల్పోయారు. 14 మందికి గాయాలు తగిలాయి.

గాయపడినవారిలో లొమ్మిదిమంది పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

ప్రమాదానికి లోనయినవారిలో మొన్నీ సభ్యనే వివాహం జరిగిన యువ దంపతులు ఉన్నారు. మరణించిన భర్త శవం పైపడి భార్య ఏడుస్తూంటే చూసేవారి కండ్లు తడుక్కుపోయింది.

—:o:—

జైన్ ఢిల్లీ పయనం

తిరువేంద్రం, ఫిబ్రవరి 6: కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి నేటి పుదయం యిక్కడనుంచి ఢిల్లీ పయనమై వెళ్లారు. ఆయన తమ పదవిని నేటి పుదయమే అప్పగించారు. పదిమాసాలు మాత్రమే ఆయన గవర్నర్‌గా వున్నారు.

ఎన్. జి. ఓలపట్ల రాష్ట్రప్రభుత్వ వైఖరి

దివితాలూకా సభలో జిలా కార్యదర్శి విమర్శ

బందరు, ఫిబ్రవరి 6: పొరుగు రాష్ట్రాలైన మద్రాసు, మైసూరు రాష్ట్రాల మాదిరిగా ఆంధ్రలో కూడ ఎన్. జి. వోలకు కరవుభత్యం పెంచనందుకు తూర్పు కృష్ణాజిల్లా నాన్ గెజెటెడ్ ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ వి. వి. ఎస్. సోమయాజులు విమర్శించారు.

అవనిగడ్డలో దివి తాలూకా ఎన్. జి. వోలు నాలుగవ తరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయులు సంయుక్త సమావేశంలో ఈమధ్య శ్రీ సోమయాజులు మాట్లాడుతూ, తాము అధిక జీతాలను కోరడం లేదనీ జీవనవ్యయ సూచితో తమకిచ్చే కరవుభత్యాన్ని ముడిపెట్టమని కోరుతూన్నామనీ అన్నారు. ఈ నెల 9వ తేదీన నిరసన దినాన్ని, అసహకారమైతే మార్చి మొదటి వారంలో కార్యాలయ బహిష్కరణ దినాన్ని జరప వలసిందని విజ్ఞప్తి చేశారు.

దివితాలూకా ఎన్. జి. వో. సంఘం అధ్యక్షుడు శ్రీ షెకు హుస్సేన్ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ సింగీ వందన సమర్పణ చేశారు. (స్వ. వి)

సభలు-సమావేశాలు

రాష్ట్ర ఎన్. జి. వోల నిరసన దినోత్సవం సందర్భంగా యీ నెల 9వ తేదీ బందరులోని టౌన్ హాలులో సాయంకాలం 6 గంటలకు సభ జరుగుతుంది. ఈ సభను తూర్పు కృష్ణాజిల్లా ఎన్. జి. వోలు, ఉపాధ్యాయులు, 4వ తరగతిఉద్యోగుల సంఘములు ఏర్పాటు చేస్తున్నాయి.

కేంద్ర ఉద్యోగులు

ఆరవదఫా డి. ఎ పెంపుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువుబత్తెం, గత అయిదు సంవత్సరాలలోను రెండవ వేతన నిర్ణాయక సంఘం నివేదిక సమర్పించిన అనంతరం, ఇంతవరకు ఆరుదఫాలు పెంచినట్టు అధికార వర్గాలు వివరిస్తున్నవి.

రెండవ వేతన నిర్ణాయక సంఘం నివేదిక అందిన వెంటనే మొదటి దఫా పెంచారు. అయితే వేతన నిర్ణాయక సంఘం సిఫారసు ప్రకారం నెలకు 300 రూ. వరకు వేతనం కలవారికి మాత్రమే ఈ పెంపుదల జరిగింది. అప్పటికి కరువుబత్తెంగా వచ్చే మొత్తాన్ని ప్రాతిపదిక వేతనంలో కలిపివేశారు.

1963 జులై ఒకటవ తేదీన రెండవ దఫా పెంచారు.

1964 ఫిబ్రవరి 1వ తేదీన మూడవ దఫా పెంచినప్పుడు 600 రూ. లకువరకు జీతం కలవారికి కొత్తరేట్లను వర్తింపజేశారు.

1964 అక్టోబరు 1వ తేదీన నాల్గవ దఫా పెంచారు.

1965 మార్చి 1న అయిదవ దఫా పెంచినప్పుడు 1000 రూ.ల వరకు జీతం వచ్చే వారికి ఇచ్చారు.

ఇప్పుడు ఆరవదఫా పెంపు చేశారు.

ఇలా కరువుబత్తెం రేట్లను మార్పు చేసిన ప్రతిదఫా కేంద్ర ప్రభుత్వానికి సాలుకు 20—25 కోట్ల రూపాయల్ల చొప్పున అదనపు వ్యయం అవుతూ వచ్చింది.

గత పన్నెండు నెలలోను జీవన వ్యయ సూచిలో పగటున పెరిగిన ప్రతి పది పాయింట్లకు, కొంత మొత్తాన్ని ఇచ్చి ఉద్యోగుల జీవన వ్యయ భారాన్ని తగ్గించడానికి కేంద్రం చేసిన వాగ్దానం ప్రకారం కరువుబత్తెం రేట్లను పెంచుతూ వచ్చారు. బహుశా నగదు రూపంలో ఇలా హెచ్చు కరువుబత్తెం రేట్లు కేంద్ర ఉద్యోగులు పొందడం అనేది ఇదే ఆఖరు పర్యాయం కావచ్చు.

ఎందుచేతనంటే, ఫిబ్రవరి 2న ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి రాష్ట్రాల ముఖ్యమంత్రులతో జరిపిన మహాసభలో కొన్ని నిర్ణయాలు జరిగాయి. వీని ప్రకారం భవిష్యత్తులో కొత్త పద్ధతిని జీవన వ్యయ భారాన్ని తగ్గించే ప్రయత్నాలు జరుగుతాయి. దీనివల్ల సంఘంలోని ఇతర వర్గాల మీద హెచ్చు భారం పడదు. ప్రభుత్వోద్యోగులకు ఆచరణలో డబ్బు రూపంలో ఇచ్చిన దానికంటే హెచ్చు ప్రయోజనాలు సమకూరగలవు.

ఇప్పుడు కొత్తగా పెంచిన రేట్ల వల్ల కేంద్రానికి సాలుకు 25 కోట్ల రూపాయలు అదనపు వ్యయం కాగలదని అంచనా వేశారు.

గత నవంబరు వరకు ఇచ్చిన కరువుబత్తెం రేట్లు, కొత్తగా పెంచిన రేట్ల వివరాలు కిందివట్టికనబట్టితెలుసుకొనవచ్చు.

వేతనం పరిమితి	కరువుబత్తెం. 30—11—65 వరకు ఇచ్చినది.		1—12—65 నుంచి ఇచ్చేది.	పెరుగుదల
రూ.	రూ.		రూ.	రూ.
70—109	33		38	5
110—149	50		58	8
150—209	65		76	11
210—399	81		93	12
400—1000	90		100	10
	(రు. 1090 వరకు మార్జినల్ సర్దుబాట్లతో)		(రు. 1100 వరకు మార్జినల్ సర్దుబాట్లతో)	

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు నాయకులపై అజయ్ ముఖర్జీ విమర్శ

కలకత్తా, ఫిబ్రవరి 5: అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగింపబడిన పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ దేశంలోని నిజమైన సోషలిజాన్ని స్థాపించేటందుకు కృషిచేయమని కాంగ్రెసు సేవకులకు నేడు విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసులోని ఒకవర్గం వారు ఏర్పాటు చేసిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ ముఖర్జీ యిలా అన్నారు.

ఈ సమావేశానికి 2 వేల మందిదాకా జిల్లాలనుండి వచ్చేవారు ప్రతినిధులు వచ్చారు.

కొంతమంది ప్రముఖ నాయకులే కాంగ్రెసు అదర్శాలను వదిలి పెట్టుబడిదారుల మీద ఆధారపడుతున్నారని దీనిని నిజమైన కాంగ్రెసు కార్యకర్తలు సహించనివి అయిన అన్నారు.

మలేసియాతో దౌత్య సంబంధాల పునరుద్ధరణ

పాకిస్తాన్ ప్రయత్నం: టుంకూరహమాన్ వెల్లడి

మలాకా, ఫిబ్రవరి 6: మలేసియాతో దౌత్య సంబంధాలను పునరుద్ధరించుకోనడానికి పాకిస్తాన్ ప్రయత్నాలు చేసిందని మలేసియా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్ నిన్నయిక్కడి వెల్లడించారు

భారత్—పాకిస్తాన్ పోరాటం సమయంలో మలేసియా భారత్ పక్షం వహించిందని ఆరోపిస్తూ, పాకిస్తాన్ మలేసియాతో తమ రవుత్య సంబంధాలను తెగతెంపులు చేసుకొన్నది.

పాకిస్తాన్ ఏ విధంగా ప్రయత్నించినదీ టుంకూ తెలియజేయలేదు.

మలాకా స్టేట్ కమ్యూనిటీహాలు కొత్త భవనానికి శ్రీ అబ్దుల్‌రహమాన్ నిన్న శంకుస్థాపన చేశారు. అనంతరంలో జరిగిన సభలో శ్రీ రహమాన్ మాట్లాడుతూ, మలేసియాలో దౌత్య సంబంధాల పునరుద్ధరించుకొంటూ ఫిలిప్పీన్స్ కూడా త్వరలో ఒక ప్రకటన చేయగలదన్నారు.

ఫిలిప్పీన్స్, పాకిస్తాన్‌లతో సంబంధాలను తెగిన నెలకొల్పుకొనడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, పొరుగు దేశాన్నుంటితో మైత్రి పూర్వకంగా కొనసాగుతూ వుండాలన్నదే మలేసియా విధానమని ఆయన అన్నారు.

"ఆహార విధానం పూర్తిగా"

డాంగే ప్రకటన

ఎర్నాకులం, ఫిబ్రవరి: 5 దేశంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ఆహార విధానంలో అతిముఖ్యమైన మౌలికమైన మార్పులు వస్తేనేగాని ఆహార పరిస్థితి బాగుపడదని కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే నేడిక్కడ అన్నారు.

కేరళంలో యిట్టి ఆహార విధాన మార్పుల నిమిత్తం ఉద్యమం చేయాల్సివున్నదని, కేవలం "రేషనింగ్" చేయాన్నంగా రానున్న ఉద్యమానికి ప్రారంభంలాంటిది మాత్రమేనని యిక్కడ బహిరంగసభలో మాట్లాడుతూ శ్రీ డాంగే అన్నారు.

ప్రతిరాష్ట్రంలోను యించు మించు యిలా "బంద్" తరుణం కోసమా అన్నట్టు వున్నదని పేర్కొన్నారు.

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునో, మీ నిజమైన భాగ్యమును గురించి చెప్పి మీరు తెలుసుకోగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒకపుష్పము పేరు వ్రాసి, మీరు పుట్టిన తేదీ, వేళ మీ పేరు మరియు చిరునామా రాయగానే వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్యగణితము మూలంగా మేము గణించి, మీకు కార్డు వ్రాసి తేదీగా యీయు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఐశ్వర్యము, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయం, సరదేశయాత్రలు, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖం, సంతానం, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మికద్రవ్యలాభం మొదలగువానినిగురించిస్పష్టంగా మూడవారీగా వ్రాసి రు. 1.25 పైసలకు మాత్రము వి.పి.గా పంపగలం. (వి.పి చార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేర్పడి కష్టములు తొలగుటకు విధానంకూడా తెలుపగలము. వివరములు మామూలే పైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు బాగుగా వ్రాయండి.

Pt. Di V DUTT SHASTRI Raj Jyothishi (A.P.) P.o. Beas (Amritsar).

చిల్లర విక్రయ సౌఖ్యాల వృద్ధికి గాను

ఢిల్లీ క్లాత్ & జనరల్ మిల్స్ కం. లి.

వారిచే

దరఖాస్తులు కోరబడుచున్నవి

ఇండియాలోని వివిధ భాగములలో రీటెయిల్ ఏజెంట్లుగాగాని లేక అధికారముగల రీటెయిల్ డీలర్లుగాగాని డిసిఎం రీటెయిల్ స్టోర్స్ నడుపుటకు ఆసక్తిగల వ్యక్తులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

రీటెయిల్ ఏజెంట్లుగా పనిచేయదలచినవారు కంపెనీ సరకులను మాత్రమే కంపెనీ షరతులు మరియు నిబంధనలమేరకు విక్రయించుటకు తమ వ్యాపారము పరిమితము చేయ అంగీకరించవలెను. అట్టి యేజెన్సీలకు మా తమ కోరినయెడల షరతులు, నిబంధనల కాపీలు పంపబడును.

కంపెనీ అధికారముగల రీటెయిల్ డీలర్లుగా పనిచేయుగోరువారికి వేరు విధమైన షరతులు విధింపబడును. ఇట్టివారు యితర మిల్లుల సరకులు కూడా విక్రయింపవచ్చును.

ఇదివరకే వ్యాపారమునకు స్థలముగలవారు, మరియు స్వల్ప వ్యవధిలోనే స్థలమును సంపాదింపగలవారికి, ప్రథమ గమనింపు వుండగలదు.

ఇప్పటికే యీ కంపెనీ సుమారు 400 ల అనుబంధ రీటెయిల్ స్టోర్సులను నడుపుచున్నది. అయినా ఇండియాలోని వివిధ రాష్ట్రాలన్నింటిలో తమ వ్యాపారం వృద్ధి చేసికొనుటకై యీ క్రొత్త విధానమును అనుసరిస్తున్నారు.

అమ్మకమునకు పంపబడు వస్త్రములలో ప్రత్తిబట్టలు, ఆరు శిల్కు బట్టలు, కాటన్ టెరిన్ యింకా యితర కృత్రిమనూలు వస్త్రములు అనేకరకాలు, పురుషులకు, స్త్రీలకు, బిడ్డలకు, యింటి వాడకకు ఉపయోగించేవి, పంపబడును.

దరఖాస్తులు పంపవలసిన అడ్రసు:

రీటెయిల్ స్టోర్ ఎక్స్‌టెన్షన్ పోస్టు బాక్సు నెం: 1713.

డిపో కంట్రోల్ సెక్షన్,

ది ఢిల్లీ క్లాత్ & జనరల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, ఢిల్లీ.

"నా వృత్తి ఇతరుల క్షేమం పరిరక్షించడమే... కాని, నా సంగతి ఎవరాలోచిస్తారు"?

"ఈ వృత్తిలో నా భవిష్యత్తు సంగతి నేనే ఆలోచించుకొనాలి. వార్ధక్యంలో నా మనుగడకు తగినది నేనే ఏర్పాటు చేసుకోవాలి. నేను రిటైరు అయిన తర్వాత నా కెవ్వరూ ప్రావిడెంట్ ఫండ్‌గాని, గ్రాట్యుయిటీగాని, లేదా పింఛన్‌గాని ఇవ్వరు అందుచేత, ఎండోమెంట్ ఎస్యూరెన్స్ పాలసీ అన్న పేరుతో జీవిత బీమా పథకం ఒకటి ఉన్నదని తెలిసేవరకు ఈ సమస్య నన్ను వేధించింది."

డాక్టర్లు, లాయర్లవంటి వృత్తులలో వున్నవారు రిటైరు అయిన తర్వాత తమ మనుగడకు తగు ఏర్పాట్లు వారే చేసుకోవాలి. అట్టివారికి ప్రయోజనకరంగా వుండేందుకుగాను ఎండోమెంట్ ఎస్యూరెన్స్ పాలసీ ఉద్దేశింపబడింది.

ఉదాహరణకు మీరు 30 సంవత్సరాల వయస్సుకలిగి వున్నవారైతే, 30,000 రూపాయలకు (లాభాలతో సహా) ఎండోమెంట్ ఎస్యూరెన్స్ పాలసీని 30 ఏళ్లకు మీరు ఇప్పుడు తీసికొంటే, ఇందుకుగాను నెలకు 90 రూపాయలు మాత్రమే మీరు కట్టవలసివుంటుంది. పైగా పాలసీ అమలులో వున్నంతకాలం మీకు పన్నుల రాయితీ కూడా వుంటుంది. కాగా, 60వ సంవత్సరంలో లాభాలతోసహా మీ పాలసీ డబ్బు మీచేతికి అందుతుంది కనుక మీరు రిటైరు అయిన తర్వాత సుఖంగా గడపవచ్చు. అంతేకాక, పాలసీ గడువుపూర్తి అయ్యేలోగా మీరు తనువు చాలించడం సంభవిస్తే, మీరు కట్టిన ప్రీమియంలలో నిమిత్తం లేకుండానే, లాభాలతో సహా 30,000 రూపాయలు మీ కుటుంబానికి చెందగలవు.

ASP/LIC/Z-39

జీవిత భీమాతో మీ కుటుంబం భవిష్యత్తు సురక్షితం

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhuprasad. Vijayawada 2667. 26 0.